



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 153 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 12 ఫిబ్రవరి 2025 పేజీలు : 12 వెల : 2/-




## ఏఐతో జాగ్రత్త..

### పారిస్ సదస్సులో ప్రధాని మోడీ కీలక ప్రసంగం

**ఫ్రాన్స్ :** ఫ్రాన్స్ రాజధాని పారిస్ లోని గ్రాండ్ ప్యాలెస్ లో జరిగిన ఏఐ యాక్షన్ సమ్మిట్‌లో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ఏఐ ఇప్పటికే మన ఆర్థిక వ్యవస్థను, భద్రతను, మన సమాజాన్ని కూడా పునర్నిర్మిస్తోందని.. ఈ శతాబ్ధంలో మానవాళికి ఏఐ కోడ్ ను రాస్తోందని ప్రధాని మోడీ అన్నారు. ఏఐ శిఖరాగ్ర సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏఐ నేటి అవసరమని చెప్పారు. ప్రపంచంలోనే ప్రతిభావంతులు మన దగ్గర ఉన్నారన్నారు. ప్రజల డేటాను సురక్షితంగా

మిగతా 2



## ఎల్ఓసీ సమీపంలో ఐఈడీ పేలుడు

### ఇద్దరు సైనికులు మృతి

జమ్మూ కశ్మీర్ లోని ఎల్‌ఓసీ సమీపంలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు సైనికులు అమరులయ్యారు. ఒకరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో జమ్మూ జిల్లాలోని ఖౌర్ పోలీస్ స్టేషన్ పరిధిలసోని కేరీ బత్తల్ ప్రాంతంలోని ఎల్వోసీ సమీపంలో ఐఈడీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు సైనికులు గాయపడగా.. వారిని ఆర్మీ ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో ఇద్దరు చికిత్స సమయంలో మరణించగా.. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

ఉగ్రవాదుల కోసం గాలింపు : అధికారుల ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ లోని నియంత్రణ లేఖ దగ్గ ఆర్మీ బృందం గస్తీ కాస్తోంది. ఆ సమయంలో

మిగతా 2

## భార్య అనుమతి లేకుండా అసహజ లైంగిక చర్య నేరం కాదు



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

భార్య అనుమతి లేకుండా భర్త అసహజ లైంగిక చర్యకు పాల్పడడం నేరం కాదని ఛత్తీస్ గఢ్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. భార్యకు 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేని పక్ష్యంలో అత్యాచారం కాదని పేర్కొంది. భర్త తన భార్యతో సమ్మతితో లేదా అనుమతి లేకుండా లైంగిక సంబంధం కలిగి ఉంటే అత్యాచారం లేదా అసహజ లైంగిక చర్యలకు పాల్పడినట్లు అభియోగాలు మోపబడవని ఛత్తీస్గఢ్ హైకోర్టు సోమవారం పేర్కొంది. లైంగిక సంబంధం లేదా అసహజ లైంగిక సంబంధంలో భార్య సమ్మతిని కలిగి ఉండడం చాలా తక్కువ అని జస్టిస్ నరేంద్ర కుమార్ వ్యాస్ సింగిల్ బెంచ్ ధర్మాసనం అభిప్రాయపడింది. "భార్య 15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు లేని పక్షంలో, భర్త తన భార్యతో చేసే ఏదైనా లైంగిక సంపర్కం

మిగతా 2

## కూటమి ప్రభుత్వానికి 8 నెలలు



### ప్రజలు ఎందుకు గెలిపించారో వివరించిన చంద్రబాబు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. సంక్షేమం- అభివృద్ధికి అదిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో ఆదాయ వనరులను పెంచుకోవడం, సంపదను సృష్టించడానికి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటోంది.

ప్రత్యేకంగా సమావేశం..ఈ క్రమంలో చంద్రబాబు తాజాగా అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్, వ్యవసాయ శాఖ మంత్ర కింజరాపు అచ్చెన్నాయుడు సహా అన్ని శాఖల మంత్రులు ఇందులో పాల్గొన్నారు. రోజంతా సాగే సమావేశం ఇది. సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. రెండు సెషన్లుగా దీన్ని విభజించారు. మొదటి సెషన్‌లో ఫైళ్ల క్లియరెన్స్, నానాటికీ దిగజారుతున్న జీఎస్టీ వసూళ్లను పెంచుకోవడం, ఆదాయ వనరుల గుర్తింపు, నిధుల సమీకరణ.. వంట అంశాలపై మంత్రులు, కార్యదర్శులు చర్చిస్తారు. రెండో సెషన్‌లో కేంద్ర బడ్జెట్, రాష్ట్రానికి జరిగిన కేటాయింపుల అంశాన్ని అజెండాగా చేర్చారు.

**ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ :** ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరంభం కానున్న నేపథ్యంలో- బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ ఉంటుంది. మంత్రులు తమ ప్రాధాన్యతల గురించి వివరించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. ఈ భేటీని ఉద్దేశించి

మిగతా 2

## ప్రశాంత్ కిషోర్‌తో విజయ్ కీలక భేటీ

### తమిళనాట పగ్గాలపై సరికొత్త వ్యూహాం!



**చెన్నై :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటి నుంచి ప్రధాన పార్టీలన్నీ కసరత్తు మొదలు పెట్టారు. అధికార, విపక్షాలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాజాగా తమిళగ వెట్రి కజగం అధ్యక్షుడు , సినీ నటుడు విజయ్, ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన సురక్ష పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్‌తో సమావేశమైయ్యారు. చెన్నై శివారులోని తన నివాసంలో భేటీ అయ్యారు. దీనిపై రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే తో అనధికార చర్చలు జరుపుతున్న తరుణంలో ఈ ఇద్దరి భేటీ తమిళనాట ప్రాధాన్యత సంతరించుకుంది. విజయ్ నివాసమైన నీలంకరైలో జరిగిన ఈ సమావేశంలో టీవీకె పార్టీ ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ భేటీలో తమిళనాడు

మిగతా 2

## వైసీపీకి అస్త్రాన్ని అందించిన పవన్?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. సంక్షేమం- అభివృద్ధికి అదిక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ క్రమంలో ఆదాయ వనరులను పెంచుకోవడం, సంపదను సృష్టించడానికి అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటోంది. నారా లోకేష్ సహా.. ఈ క్రమంలో చంద్రబాబు తాజాగా అన్ని మంత్రిత్వ శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్

మిగతా 2

## పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించా

మిగతా 2




## 8 నెలల చంద్రబాబు సర్కార్ వైఫల్యాలే ప్రధానాస్త్రంగా



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. వరుస భేటీలను నిర్వహిస్తోన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. జగన్ 2.0 అంటూ ఇటీవలే ప్రకటించారు జగన్. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్.. వైఎస్ఆర్సీపీలో చేరడం మరింత ఊపునిచ్చినట్టయింది. కాంగ్రెస్‌కు చెందిన మరికొందరు సీనియర్లు వైసీపీ కండువా కప్పుకొంటారనే ప్రచారం సైతం జరుగుతోంది. ఈ పరిస్థితుల మధ్య జగన్ మరోసారి సీనియర్ నాయకులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించార్ను. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని గుర్తు చేశారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలంటూ పిలుపునిచ్చారు. మంగళవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్ నేతలతో వైఎస్ జగన్ సమావేశం అయ్యారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వం ఏ ఒక్కటీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. ఫలితంగా- ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజురోజుకీ తీవ్రతరమౌతోందని చెప్పారు. ఈ పరిస్థితుల్లో

మిగతా 2

## జనసేన నేత బాగోతాలను లైవ్‌లో కడిగిపారేసిన జర్నలిస్ట్

### ఇది కదా అసలు జర్నలిజం అంటే



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుపతి జనసేన నాయకుడు కిరణ్ రాయల్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.కిరణ్ రాయల్ నిజస్వరూపాన్ని ఓ మహిళ బయటపెట్టింది.కిరణ్ మోసాన్ని వివరిస్తూ ఓ మహిళ విడుదల చేసిన వీడియో కలకలం రేపిన సంగతి తెలిసిందే. కిరణ్‌రాయల్ తనను బెదిరించి.. రూ.కోటికిపైగా నగదు, 25 సవర్ల

మిగతా 2

## జమిలి ముందుకొస్తోంది ?

### బాబు, రేవంత్..బీ అలర్ట్-మాజీ కేంద్రమంత్రి షాకింగ్..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలో ఉన్న మోడీ సర్కార్ ఈసారి జమిలి ఎన్నికలు ఖాయమని ఎప్పుడో తేల్చేసింది. ఇప్పుడు వరుసగా హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయాలతో ఊపుమీదున్న కేంద్రం.. జమిలి ఎన్నికల్ని ముందుకు జరుపుతోందా ? ఈ మేరకు ఢిల్లీలో ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయా ? అంటే

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## పరువుకు వైకల్యం

సమాజంలో భాగమే%కానీ సాధారణ జీవితం గడపలేరు. అందరితో సమానమే% అయినా ఆత్మవిశ్వాసంతో మనలేరు. శారీరక సమస్యల కంటే కూడా మానసిక వైకల్యం వారికి ప్రతిబంధకమౌతుంది. న్యూనతా భావానికి గురిచేస్తుంది. 'కనబడే వికలం కన్న/ మదిలో వైకల్యమున్న/ మహా ప్రమాదకరము/ దీన్ని ఎరిగి మసలుమన్న' అంటారో కవి. ఇదో సంక్లిష్ట వాస్తవ స్థితి. పరిజ్ఞానం, ప్రవర్తన వంటి అంశాలకు సంబంధించి కనిస్తుంది. ఏది నిజమో ఏది కాదో చెప్పలేని పరిస్థితిలో వుంటారు. ప్రతి 8 మందిలో ఒకరు చొప్పున ప్రపంచవ్యాప్తంగా 97 కోట్ల మంది మానసిక రుగ్మతతో బాధపడుతున్నారు. ఈ వైకల్యానికి వారు బాధ్యులు కాకున్నా% సామాజిక వివక్ష, మానవహక్కుల ఉల్లంఘనను ఎదుర్కొంటున్నారు. అందరూ వున్నా, అన్ని హక్కులూ వున్నా% ఏమీ వినియోగించుకోలేని వారుగా బతికేస్తున్నారు. వారేం చేస్తున్నారో వారికే తెలియని స్థితి. కొన్నిసార్లు వారికివారే హాని చేసుకోవడమో, ఇతరులకు హాని చేయడమో చేస్తుంటారు. ఏ వైకల్యం లేని మనిషి జీవితం సాఫీగానే సాగిపోతుంది. చిన్న వైకల్యం వున్నా%అది జీవితాంతం వారిని పీడిస్తుంది. కొందరు పుట్టుకతో ఆరోగ్యవంతులుగా పుట్టినప్పటికీ హఠాత్తుగా మానసిక రోగులుగా మారుతుంటారు. మొదట్లో దీన్ని తేలిగ్గా తీసుకోవడంతో సమస్య జటిలంగా మారుతుంది. చాలామందికి మానసిక వైకల్య సమస్యలపై నిశితమైన పరిశీలన లేకపోవడం, ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందించలేకపోవడం, మానసిక వైకల్యం వున్నవారికి చికిత్స చేసే వైద్యులు అందుబాటులో లేకపోవడం వంటివి కారణమౌతున్నాయి. తమ పిల్లలకు మానసిక వైకల్యమని చెప్పుకోడానికి కూడా భయం. బంధువుల్లో పరువు పోతుందనో, చులకనైపోతామనో దాచిపెట్టే ప్రయత్నం చేస్తుంటారు. ఈ రుగ్మతలున్న వారు తేడాగా ప్రవర్తిస్తుంటారు. లేదా ఇతరుల దృష్టిలో వింత ఆలోచనలు, ప్రవర్తన వున్నవారిగా కనిపిస్తుంటారు. 'ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని మందలించిన తల్లిపై కత్తితో దాడి చేయడంతో, ఆమె అక్కడికక్కడే చనిపోతుంది. అతనికి మతి స్థిమితం సరిగాలేదని బంధువులు చెబుతుండగా, అప్పుడప్పుడు బట్టలు వేసుకోకుండానే ఇంట్లో తిరిగేవాడని పనిమనిషి చెబుతుంది.' ఇదొక ఉదాహరణ మాత్రమే. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు నుంచే ఈ సమస్య ప్రారంభమౌతుంది. మానసిక రుగ్మతలు, మానసిక వైకల్యం వంటివన్నీ ఒకేలా వుండవు. ఈ బలహీనతలు పెరిగి పెద్దదవడానికి కుటుంబ సభ్యులు కూడా కారణమౌతున్నారని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. మానసిక వైకల్యాన్ని పరువుకు సంబంధించిన అంశంగా చూస్తున్నారే తప్ప% ఇదొక అనారోగ్య సమస్య అని, అన్ని రోగాల మాదిరిగానే చికిత్స చేయించాలన్న భావనతో చూడలేకపోతుండం కూడా ఒక సామాజిక రుగ్మత. ఆందోళన, నైరాశ్యం వంటి మానసిక రుగ్మతలు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ప్రబలుతున్నాయి. వారి విపరీత ప్రవర్తన వల్ల ఎటువంటి అనర్థాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబంతో పాటు సమాజానికి వుంది. అందరిలాగే సమాన గౌరవం, జీవించే హక్కు వారికీ వుంది. మానసిక వైకల్యం కారణంగా ఎవరినీ వివక్షకు గురిచేయకూడదని ఐరాస స్పష్టంగా చెబుతోంది. ముఖ్యంగా మానసిక రుగ్మతలతో బాధపడుతున్న చాలామందికి సమర్థవంతమైన సంరక్షణ, చికిత్స అందుబాటులో లేదు. సరైన సమయంలో సరైన చికిత్స అందించడం ద్వారా వారిని మామూలు మనుషులుగా తీర్చిదిద్దవచ్చు. నోబెల్ బహుమతి గ్రహీత, అమెరికన్ కవయిత్రి లూయిస్ గ్లక్% చిన్నప్పుడు తీవ్రమైన అనారోగ్య సమస్యతో బాధపడేది. తరచూ చావు గురించి ఆలోచించేది. కొన్నేళ్లపాటు మానసిక చికిత్స కూడా తీసుకుంది. తన తల్లి వినిపించిన గ్రీకు పురాణగాథలు, ప్రకృతి ఆరాధన వంటివి లూయిస్‌ను ఎంతగానో ప్రభావితం చేశాయి. మానసిక రుగ్మతల నుంచి, చనిపోవాలన్న కోరిక నుంచి% సాహిత్యం వైపు నడిపించాయి. మనిషి తలచుకుంటే% ఏదీ అసాధ్యం కాదు. 'అలుముకున్న చీకటిలోనే అలమటించనేల/ కలతలకే లొంగిపోయి కలవరించనేల/ సాహసమను జ్యోతిని చేకూని సాగిపో' అంటారు మహాకవి శ్రీశ్రీ. మానసిక వైకల్యంతో బాధపడుతున్న వారికి సరైన చికిత్స అందించగలిగితే, కుటుంబం వారికి అండగా వుంటే% వారు కూడా సమాజంలో గొప్పవారిగా నిలబడతారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## ఎల్‌ఓసీ సమీపంలో ఐఈడీ పేలుడు

ఉగ్రవాదులు ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ముగ్గురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే ఆదనపు ఆర్మీ దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిని సైనికులను ఆస్పత్రికి తరలించిన తర్వాత ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను ప్రారంభించారు. పేలుడుకు సంబంధించిన విషయాలపై ఆరా తీస్తున్నారు. ఉగ్రవాదులు అమర్చి ఉంటారని భావిస్తున్న ఇంప్రూవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైజ్(%×జుణ%)పేలడం వల్ల పేలుడు సంభవించిందని ప్రాథమిక సమాచారం వెల్లడించింది. పేలుడు జరిగిన వెంటనే ఆ ప్రాంతమంతా దిగ్బంధించబడిందని అధికారులు వెల్లడించారు.

కాల్పుల్లో సైనికుడికి గాయాలు

ఇదిలా ఉండగా.. సోమవారం రౌజౌరి జిల్లాలోని నియంత్రణ రేఖ వద్ద జరిగిన కాల్పుల్లో ఒక ఆర్మీ సైనికుడు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. నౌషెరా సెక్టార్ లోని కలాల్ ప్రాంతంలోని ఫార్వర్డ్ పోస్ట్ లో ఆ జవాన్ కు బుల్లెట్ గాయాలు కావడంతో వెంటనే ఆర్మీ ఆస్పత్రికి తరలించారు. సోమవారం మధ్యాహ్నం 2.40 గంటల ప్రాంతంలో ఎల్వోసీ వెంబడి కాల్పులు జరిగాయి. ఫిబ్రవరి 8న కేరీ సెక్టార్ లోని నియంత్రణ రేఖ వెంబడి అడవి నుంచి వచ్చిన ఉగ్రవాదు ఆర్మీ పెట్రోలింగ్ చేస్తున్న వ్యక్తిపై కాల్పులు జరిపారు. ప్రతీకారంగా భారత దళాలు కూడా కొన్ని రౌండ్ల కాల్పులు జరిపాయి. అనంతరం ఆ ప్రాంతంలో కఠినమైన నిఘాను ఏర్పాటు చేశారు.

ఎల్‌ఓసీ దగ్గర దొరికిన ఆయుధాలు

కుప్వారా జిల్లాలోని నియంత్రణ రేఖకు సమీపంలోని కర్నా ప్రాంతంలో సోమవారం జరిగిన సోదాల్లో భద్రతా దళాలు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. కర్నా తహసీల్ లోని బాడి మొహల్లా అమ్రోహి ప్రాంతంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు సమాచారం అందడంతో సైన్యం, పోలీసుల సంయుక్త బృందం ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టిందని అధికారులు వెల్లడించారు. ఆ సోదాల్లో భద్రతా దళాలు ఒక ఏకే47 రైఫిల్, ఒక ఏకే మ్యాగజైన్, ఒక సైగా ఎంకే రైఫిల్, ఒక సైగా ఎంకే మ్యాగజైన్, 12 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నాయి.

## చర్య నేరం కాదు

లేదా లైంగిక చర్యను అత్యాచారంగా పరిగణించలేమని స్పష్టంగా తెలుస్తుంది. అసహజ చర్యకు భార్య సమ్మతి లేకపోవడం దాని ప్రాముఖ్యతను కోల్పోతుంది కాబట్టి, అప్పీల్ దారుడిపై ఐపీసీ సెక్షన్లు 376, 377 కింద నేరం నిరూపించబడదని ఈ కోర్టు అభిప్రాయపడింది" అని జస్టిస్ నరేంద్ర కుమార్ వ్యాస్ నేతృత్వంలోని సింగిల్ బెంచ్ పేర్కొంది. %ూశ్రీంశీ =ఝుం% గుర్తు పట్టలేనంతగా మారిపోయిన రవితేజ..ఇలా ఉన్నాడేంటీ..? అసలు విషయం ఏంటంటే? కోర్టులో అప్పీలుదారుడు మరెవరో కాదు మరణించిన బాధితురాలి భర్త. అప్పీలుదారుడు(భర్త) బాధితురాలి సమ్మతికి విరుద్ధంగా ఆమెతో అసహజ లైంగిక సంబంధం పెట్టుకున్నాడు. బాధితురాలికి నొప్పిగా ఉందని ఫిర్యాదు చేయడంతో ఆస్పత్రిలో చేర్చాడు. ఆమె ఆరోగ్యం క్షీణించింది. ఈ క్రమంలో బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నమోదు చేశారు. తన భర్త బలవంతపు లైంగిక సంబంధం కారణంగా తాను అనారోగ్యానికి గురయ్యానని బాధితురాలు పేర్కొంది. ఆ తర్వాత బాధితురాలు అదే రోజు ప్రాణాలు విడిచింది. ట్రయల్ కోర్టు భర్తను సెక్షన్ 377, 376, 304 కింద నేరాలకు పాల్పడినట్లు నిర్ధారించింది. ట్రయల్ కోర్టు భర్తకు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. దీనికి వ్యతిరేకంగా భర్త హైకోర్టులో అప్పీలు దాఖలు చేశాడు. కోర్టు ఏం చెప్పిందంటే.. ? భార్య వయస్సు 15 సంవత్సరాల కంటే తక్కువ కాకపోతే భర్త చేసే ఏదైనా లైంగిక చర్యను ఎట్టి పరిస్థితుల్లో అత్యాచారంగా పరిగణించలేమని కోర్టు తన తీర్పులో పేర్కొంది. ఈ విధంగా అసహజ చర్యకు భార్య అనుమతి లేకపోవడం దాని ప్రాముఖ్యతను కోల్పోతుందని తెలిపింది. కాబట్టి ఐపీసీ సెక్షన్లు 376, 377 కింద అప్పీలుదారునిపై నేరం మోపబడదని కోర్టు అభిప్రాయపడింది. ఇది ఈ కోర్టు జోక్యానికి అర్హమైనదని కోర్టు పేర్కొంది. ఈ కారణంగా కోర్టు అప్పీలుదారుడిని అన్ని ఆరోపణల నుంచి నిర్దోషిగా విడుదల చేసింది. భర్తను జైలు కస్టడీ నుంచి వెంటనే విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది.

## విజయ్ కీలక భేటీ

రాజకీయ పరిస్థితులు, జాతీయ పరిణామాలు, 2026లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వ్యూహంపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక సూచనలు చేసినట్లు సమాచారం. నెల రోజులకే అయితే టీవీకే తరుపున వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్‌ను నియమించేందుకు ఎటువంటి ఒప్పందం జరగలేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే విజయ్, తన పార్టీ ఎన్నికల వ్యూహాన్ని రూపొందించేందుకు ప్రత్యేకంగా జాన్ ఆరోకియాసామిని నియమించుకున్నారు. రాజకీయ వ్యూహకర్త ఆధర్ అర్జునాను పార్టీ ప్రధాన కార్యదర్శిగా నిమించి ప్రచార బాధ్యతలనున ఆయను అప్పగించారు. 2023 అక్టోబర్‌లో నిర్వహించిన రాష్ట్రమహాసభకు ముందే ప్రశాంత్ కిషోర్‌ను టీవీకే సంప్రదించే ప్రయత్నం చేసింది. అయితే అది వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఇప్పుడు ఈ ఇద్దరు సమావేశమైయ్యారు. గతంలో డీఎంకే తరుపును ఎన్నికల వ్యూహాకర్తగా ప్రశాంత్ కిషోర్ పనిచేశారు. ఆ అనుభవం ఇప్పుడు టీవీకే ఉపయోగించేకునే పనిలో పడిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్ననారు. ప్రశాంత్ కిషోర్ -విజయ్ మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది వాయిస్ ఆఫ్ కామన్ అనే ఎన్నికల వ్యూహ సంస్థను నడిపిస్తున్న ఆధర్ అర్జునానే. ఇటీవల టీవీకే తమ పార్టీ ఎవరితోనైనా పొత్తుకు సిద్ధమేనని , కానీ విజయ్ నాయకత్వాన్ని ఆమోదించిన పార్టీ మాత్రమే తమతో కలిసి రావచ్చని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్‌తో విజయ్ భేటీ కావడం.. ఇప్పటి నుంచే ఎన్నికల కోసం పొత్తులు, ఎన్నికల వ్యూహం, ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అటు 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 120 జిల్లాల కార్యదర్శులను నియామకం చేసే పనిలో టీవీకే పడింది. ఈ నియామ ప్రక్రియ పూర్తయిన తర్వాత పార్టీ మరింత చురుగ్గా ఎన్నికల వ్యూహాన్ని అమలు చేయనుందని ఆ పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

## వైసీపీకి అస్త్రాన్ని అందించిన పవన్?

వ్యవసాయ శాఖ మంత్ర కింజరాపు అచ్చెన్నాయుడు సహా అన్ని శాఖల మంత్రులు ఇందులో పాల్గొన్నారు. రోజంతా సాగే సమావేశం ఇది. సాయంత్రం 6 గంటల వరకు ఉంటుంది. ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఆరంభం కానున్న నేపథ్యంలో- బడ్జెట్ రూపకల్పనపైనా చర్చ ఉంటుంది. మంత్రులు తమ ప్రాధాన్యతల గురించి వివరించే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలను ఈ సందర్భంగా ఆయా శాఖల కార్యదర్శులు, విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. కూటమి నిర్ణయాలతో చాపకింద నీరులా..!" పవన్ డుమ్మా..? ఈ కీలక భేటీకి పవన్ కల్యాణ్ దూరం అయ్యారని తెలుస్తోంది. చంద్రబాబు మంత్రివర్గ సహచరులందరూ దీనికి హాజరైనప్పటికీ.. ఆయన మాత్రమే రాలేదని చెబుతున్నారు. దీనికి ప్రధాన కారణం- వైరల్ ఫీవర్‌తో బాధపడుతోండటమేనని అంటున్నారు. అయినప్పటికీ- ఈ కార్యదర్శుల భేటీకి సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నారని సమాచారం. వైసీపీ నుంచి విమర్శల దాడి.. ఈ భేటీకి దూరం కావడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అస్త్రాన్ని అందించినట్టయింది. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టడానికి ఉద్దేశించిన బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పన కోసం చంద్రబాబు అదే పనిగా కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తే పవన్ ఎందుకు వెళ్లలేదంటూ ప్రశ్నిస్తోన్నాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామాలకు మంచినీటి సరఫరా. వేసవిలో మంచినీటి ఎద్దడిని నివారించడానికి అనుసరించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన చర్యలు, బడ్జెట్ కేటాయింపులు ఎంతో కీలకం. గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం బడ్జెట్‌లో భారీ కేటాయింపులు అత్యవసరం కూడా. అలాగే- పర్యావరణం, అడవులు కూడా. కీలక భేటీకి.. అలాంటి ప్రాధాన్యత ఉన్న శాఖలకు ప్రాతినిథ్యాన్ని వహిస్తోన్న పవన్ కల్యాణ్.. ఈ భేటీకి హాజరు కాకపోవడం పట్ల వైఎస్ఆర్సీపీ శ్రేణులు ప్రశ్నిస్తోన్నాయి. కూటమిలో లుకలుకలే దీనికి కారణం అంటూ ఆ పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. దీనిపై ఆ పార్టీ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లపై భారీగా కామెంట్స్ పోస్ట్ అవుతున్నాయి.

## పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా

లన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 110 పరీక్షా కేంద్రాలలో 19217 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీరిలో 19010 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 207 మంది ప్రైవేటు విద్యార్థులన్నారు. రెగ్యులర్ పదవ తరగతి పరీక్షలతో పాటు 1195 మంది ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. పదవ తరగతి ప్రశ్నా పత్రాలు అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్ కి పరీక్షలకు ఒక వారం ముందే చేరుకుంటాయని..అనంతరం రూట్ ఆఫీసర్లు, ఎంఈఓ ల పర్యవేక్షణలో జిల్లాలోని 22 మండలాలలోని పోలీస్ స్టేషన్ల కు తరలించి అక్కడ నుంచి పరీక్ష రోజున సంబంధిత సీఎస్డీవోలు ప్రశ్నా పత్రాలను పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్తారని జిల్లా విద్యాశాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. స్ట్రాంగ్ రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ షాపులు మూసివేసే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు.పరీక్షా కేంద్రం వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షలు జరుగు సమయాలలో పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్తు అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సూచించారు. పరీక్ష ముగిసిన తర్వాత ఆన్సర్ పేపర్లను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పని చేస్తూ 10వ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, అడిషనల్ ఎస్పీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్, డిఇఓ సలీం భాషా, అమలాపురం, రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారులు కే మాధవి, డి అఖిల, డి ఎం హెచ్ ఓ దుర్గారావు దొర , జిల్లా రవాణా అధికారి యన్ శ్రీనివాస్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జమిలి ముందుకొస్తోంది ?

అవునంటున్నారు ఏపీకి చెందిన మాజీ కేంద్రమంత్రి. ఈ మేరకు అలర్ట్ గా ఉండాలని తెలుగు రాష్ట్రాల సీఎంలను ఆయన కోరారు. తిరుపతి మాజీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. అక్కడ పార్టీ పెద్దలతో పాటు పలువురు కీలక వ్యక్తుల్ని ఆయన కలుస్తున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో రాజకీయం మారుతోందన్న అంశాన్ని ఆయన తెలుసుకున్నారు. అంతే కాదు దాన్ని బయటపెట్టారు కూడా. అంతా ఊహిస్తున్నట్లుగా 2028లోనే 2029లోనో కాదు 2027లోనే పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని చింతా మోహన్ ఇవాళ తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ ఈ మేరకు జమిలి ఎన్నికల విషయంలో జాగ్రత్త పడాలని చింతా మోహన్ సూచించారు. నిన్న తాను ఢిల్లీ వచ్చానని, కాసేపు అటూ, ఇటూ తిరిగానని, ఢిల్లీలో దాగివున్న రాజకీయ రహస్యం తెలిసిపోయిందని చింతా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పోలవరంలో ఓ ముఖ్యమంత్రి 6 వేల కోట్లు అక్రమంగా సంపాదించడని, ఆయన పేరు తాను చెప్పదల్చుకోలేదన్నారు. గతంలో చంద్రబాబు పోలవరాన్ని ఏటీఎంగా మార్చుకున్నట్లు మోడీ చేసిన ఆరోపణలపై ప్రశ్నిస్తే..ఆయన చాలా భయస్తుడని, కాస్తో కూస్తో... భయం, నీతి ఉందన్నారు. ఆయన చాలా జాగ్రత్త పరుడన్నారు. పార్టీలు వేరైనా, తామిద్దరిదీ ఒకటే ప్రాంతం అన్నారు. చంద్రబాబు గురించి తనకు బాగా తెలుసన్నారు.

## లైవ్‌లో కడిగిపారేసిన జర్నలిస్ట్

బంగారం కాజేసి ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేశాడని.. అందుకే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ లక్ష్మి అనే మహిళ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాధిత మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో సంచలనంగా మారింది.ఇప్పుడు అప్పు తీర్చమని అడిగితే తన పిల్లల్ని చంపుతామని బెదిరిస్తున్నాడని ఆరోపించారు. తనకు అప్పులు ఇచ్చిన వాళ్ల దగ్గర నుంచి ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయన్న లక్ష్మి.. తనకు చావే శరణ్యమంటూ సెల్ఫీ వీడియో రిలీజ్ చేశారు.అయితే జగన్‌ను విమర్శించడం వల్లే తనని ఈ కేసులో ఇరికించారని చెప్పి కిరణ్ రాయల్ తప్పించుకునే ప్రయత్నం చేశారు. దీనికి సంబంధించి ఓ ప్రముఖ ఛానెల్‌తో లైవ్ ప్రోగ్రామ్‌లో కిరణ్ రాయల్ మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ జర్నలిస్ట్, కిరణ్ రాయల్‌కు మధ్య ఆసక్తికర సంభాషణ సాగింది. లక్ష్మిని మీ సోదరిగా భావించవచ్చా అంటే, ఆమె మా ఫ్లాట్ పక్కనే ఉండే మహిళ అని చెల్లెలు కాదని కిరణ్ రాయల్ చెప్పుకొచ్చారు. దీనికి సదరు జర్నలిస్ట్ మాట్లాడుతూ.. మా ఫ్లాట్ పక్కన చాలామంది ఉంటారని, వారెవ్వరూ కూడా తనతో ఇలా చేయలేదని, మా ఫ్లాట్‌కు వచ్చే మహిళలు, మా ఆవిడ కోసం వస్తారని, అంతే కాని, హొటల్‌కు తీసుకువెళ్లి గొలుసు గిఫ్ట్‌గా ఇచ్చి ఐ లవ్ యు చెప్పలేదని జర్నలిస్ట్ , కిరణ్ రాయల్‌కు కౌంటరిచ్చారు. ఇలా ఆ జర్నలిస్టు ప్రశ్నల వర్షం కురిపించడంతో కిరణ్ రాయల్‌కు ఏం చెప్పాలో తెలియలేదు. చివరికి నీళ్లు నమలక తప్పలేదు. మరోవైపు బాధితురాల లక్ష్మిపై అనేక కేసులు ఉండటంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అలాగే లక్ష్మి అభియోగల నేపథ్యంలో కిరణ్ రాయల్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని జనసేన అధినాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## వైఫల్యాలే ప్రధానాస్త్రంగా

పార్టీ నాయకత్వం అంతా సమష్టిగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందని జగన్ అన్నారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ మోసాలను ప్రజల్లో ఎండ గట్టాలని సూచించారు. సూపర్ 6 హామీల అమలుపై చేతులెత్తేయడమే కాకుండా- ఏవేవో కుంటి సాకులు చెబుతూ.. వాటిని ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తోన్నారని అన్నారు జగన్. వీటన్నింటినీ జనంలోకి తీసుకెళ్లాలని, చంద్రబాబు వంచన, దారుణ మోసాలను మరింత లోతుగా ప్రజలకు వివరించాలని, అందు కోసం రోజూ ప్రజల్లో ఉండాలని, వారితో మరింత మమేకం కావాలని జగన్ సూచించారు. తమ ఎనిమిది నెలల పాలనలో చోటు చేసుకున్న వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, సంక్షేమ పథకాలను అమలు చేయకపోవడం వల్ల కలుగుతోన్న నష్టం గురించి చెప్పాలని కోరారు. సమావేశంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొట్టు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎస్వీ మోహన్‌రెడ్డి, కైలే అనిల్‌కుమార్, కావటి మనోహర్‌నాయుడు, సురేష్‌బాబు, గోరంట్ల మాధవ్, ఈపూరు గణేష్, ఆలూరు సాంబశివారెడ్డి, మజ్జి శ్రీనివాసరావు, వంకా రవీంద్రనాథ్, అదీప్‌రాజు, పేర్నికిట్టు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి 8 నెలలు

చంద్రబాబు మాట్లాడారు. రేపటితో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుందని గుర్తు చేశారు. అయిదు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం తిరోగమించిందని, అందుకే అప్పటి ప్రభుత్వాన్ని, పరిపాలనను ప్రజలు అంగీకరించలేదని అన్నారు. తమపై విశ్వాసం ఉంచి భారీ 165 నియోజకవర్గాల్లో గెలిపించారని వ్యాఖ్యానించారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామని చెప్పారు.

ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి..

ప్రతిసారీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడల్లా ఏదో ఒక సవాల్ ఎదురవుతుంటుందని, ఇప్పుడు మాత్రం ఒకటి రెండు కాదని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోన్నామని చంద్రబాబు అన్నారు. ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే వివిధ శాఖలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామని గుర్తు చేశారు.

అనేక వ్యవస్థలు నిర్వీర్యం

గత అయిదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అనేక వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని వ్యాఖ్యానించారు. వాటన్నింటినీ గాడిలో పెట్టడానికే ప్రజలు అధికారం ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడు నెలల పరిపాలనలో అదే చేశామని వివరించారు. పాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నిస్తోన్నామని చెప్పారు.

90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు

కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, ఇతర స్పాన్సర్డ్ స్కీమ్‌లను అనుసంధానం చేసుకుంటోన్నామని చంద్రబాబు వివరించారు. దాదాపుగా 90కి పైగా సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌లు ఉంటే వాటి నిధులన్నింటినీ కూడా గత ప్రభుత్వం మళ్లించిందని విమర్శించారు. ఇప్పుడు వాటన్నింటినీ సరి చేయాలనే ఉద్దేశంతో ప్రజలు తమకు అధికారాన్ని అప్పగించారని, అధికార యంత్రాంగంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించుకోవాలని సూచించారు.

## ఏఐతో జాగ్రత్త..

ఉంచడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. ఏఐ భవిష్యత్తు ఇంకా చాలా ప్రకాశవంతంగా ఉంటుందన్నారు. యంత్రాల శక్తి పెరుగుతుండడంతో కొందరు ఆందోళన చెందుతున్నారని.. కానీ ఆందోళన చెందడానికి ఏమీ లేదన్నారు.

ఏఐతో జాగ్రత్త..

ఏఐ విషయంలో దేశాలన్నీ ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించిన ప్రధాని మోడీ.. ఏఐ పరిజ్ఞానంతో వచ్చే మార్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రదాని మోడీ.. ఏఐ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. పలు దేశాధినేతలు, టెక్ రంగ నిపుణులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. ఏఐ కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తోందని.. ఏఐ మానవత్వ నియమావళిని అన్నారు. ఏఐ లక్షలాది మంది జీవితాలను మారుస్తోందన్నారు. కాలంతో పాటు ఉపాధి స్వభావం కూడా మారుతోందన్నారు. ఏఐ వల్ల కలిగే ఉపాధి సంక్షోభంపై మనం శ్రద్ధ వహించాలన్నారు. సాంకేతికత ఉద్యోగాలను తీసివేయదని చరిత్ర సాక్ష్యంగా ఉందని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు.

ఉద్యోగాలు పోతాయి అనేది వదంతే..

ఏఐ మన రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, భద్రత, సమాజాన్ని సానుకూల రీతిలో మారుస్తోందన్నారు. ఏఐ వల్ల మనం చేసే అన్ని పనుల్లో మార్పులు వస్తాయని ప్రధాని చెప్పారు. ప్రస్తుతం ఏఐతో ఉద్యోగాలు పోతాయనే వదంతు ప్రచారంలో ఉందన్నారు. కొత్త రకం ఉద్యోగాల సృష్టి జరుగుతోందని.. వాటిని అందిపుచ్చుకోవడం కోసం స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ అవసరమన్నారు. ఉద్యోగాల్లో నైపుణ్యం పెంచుకునే వారికే ఉన్నత అవకాశాలు ఉంటాయన్నారు. డిజిటల్ మార్కెట్, వాణిజ్యం దిశగా ఇండియా ముందుకు వెళ్తోందన్నారు ప్రధాని నరేంద్ర మోడీ. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వంటి రంగాలను మెరుగుపర్చడం ద్వారా కోట్లాది మంది జీవితాలను మార్చడంలో ఏఐ సహాయపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రధానికి ఘన స్వాగతం

ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం లభించింది. ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రధాని మోడీకి స్వాగతం పలికారు. ఈ ఏఐ యాక్షన్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐ టెక్నాలజీ సీఈవోలు సహా పలువురు నాయకులకు కీలక వేదికగా మారింది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం
ఫిబ్రవరి/12/2025

3

www.viswamvoice.com


## ఆరు నిమిషాల్లో అన్నవరం

**- నిండు ప్రాణం కాపాడిన పోలీస్ యంత్రాంగం**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** సకాలంలో స్పందించి కేవలం 6 నిమిషాల వ్యవధిలో ఆత్మ హత్యకు పాల్పడిన వ్యక్తిని కాపాడిన జిల్లా పోలిసు యంత్రాంగం. వివరాల్లోకి వెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంకు చెందిన వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో చనిపోదామని నిర్ణయించుకుని తనకు కావలసిన బంధువులకి సెల్ఫీ వీడియో పెట్టి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్దమయ్యాడు. బంధువులు ద్వారా రాత్రి 11:21 గంటలకు సమచారం అందుకున్నపి.గన్నవరం సీ.ఐ భీమరాజు వెంటనే స్పందించి జిల్లా ఐ టి కోర్ సిబ్బంది జాఫర్ సహాయంతో భాదితుని సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా భాదితుడు కాకినాడ జిల్లా అన్నవరం లో ఉన్నట్లు తెలుసుకుని అన్నవరం ఎస్సై శ్రీహరి కి సమాచారాన్ని పంపి సేల్ఫీ వీడియో లోని క్లిప్పింగ్ ఆధారంగా భాదితుడు లాడ్జ్ రూం లో ఉన్నట్లుగా భావించి అన్నవరం ఎస్సై శ్రీహరి వీడియో క్లిప్పింగ్ లాడ్జ్ ఓనర్స్ గ్రూప్ లో షేర్ చేసి అందర్నీ అలర్ట్ చేయగా వెంటనే ఒక లాడ్జ్ యజమాని అతడిని గుర్తించి సరిగ్గా ఉరివేసుకొని సమయంలో తలుపు బద్దలు కొట్టి అతన్ని కాపాడడం జరిగింది. ఈ విషయంలో కీలక పాత్ర వహించి రాత్రి 11:21 నుంచి 11:27 మధ్యలో ఆత్మహత్యకు పాల్పడిన వ్యక్తిని కేవలం ఆరు (6) నిమిషాల వ్యవధిలో కాపాడిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పి బి.కృష్ణారావు, ఐ పి ఎస్ అభినందించారు.

**జువైనల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) చట్టం గురించి**

## మాట్లాడిన కాకినాడ జిల్లా ఎస్పీ



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు మరియు గ్రామ / వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శిలతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జువైనల్ జస్టిస్ యాక్ట్ అమలవుతున్న విధానము, మిషన్ వాత్సల్య పథకము, పిల్లల సంరక్షణ మరియు రక్షణ సంబంధించిన చట్టాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమగ్ర శిశు అభివృద్ధి సేవలు విభాగం వారు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలి

**- జిల్లా ప్రారంభ జోక్యం (డిఈఐ సి) కేంద్రాలు ఏర్పాటు - డోర్ టూ డోర్ కాంపెయిన్ ఫిబ్రవరి 10 నుంచి 24 వరకు**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మన సమాజంలో ఎటువంటి లోపాలు ఉన్న పిల్లలు పుట్టకుండా పూర్తి ఆరోగ్య వంతమైన పిల్లలు పుట్టే విధంగా ఉండాలని జిల్లా ప్రారంభ జోక్యం కేంద్రాలు ఏర్పాటు చేసుకోవడం జరిగుతోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు డోర్ టు డోర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ సమాజంలో భావి భారత పౌరులు ప్రతి ఒక్కరూ ఎటువంటి లోపాలు లేకుండా పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆ దిశలో హైకోర్టు ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలోనూ డిఈఐసి సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. మాకు వచ్చిన సమాచారం ప్రకారం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు,డిఎం అండ్ హెచ్ ఓ, జిల్లా లీగల్ అథారిటీ సెక్రటరీ, మండల సెక్రటరీ వారందరితో కలిపి ఒక టీం గా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి జిల్లాకు ఈ టీములను పర్యవేక్షణ నిమిత్తం పంపి వారి ద్వారా అక్కడ ఎవరైనా దివ్యాంగులు పిల్లలు



ఉన్నట్లయితే సంబంధించిన వ్యక్తుల సమాచారాన్ని వెంటనే తెలుసుకొని తక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె అన్నారు.డోర్ టు డోర్ క్యాంపెయిన్ ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 24వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు. డిస్టిక్ లీగల్ అథారిటీ సొసైటీ క్రింద ఉన్న తూర్పుగోదావరి కోనసీమ అల్లూరి సీతారామరాజు కాకినాడ జిల్లాలకు సంబంధించిన ప్రాంతాలలో నమోదైన కేసులు రిఫరెన్స్కు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్ ఉన్న డిఈఐసి కేంద్రాన్ని సందర్శించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు చిన్నారులను, దివ్యాంగులను ఇంటి వద్దనే ఉంచుకొని పనికి వెళ్లే తల్లిదండ్రులను గుర్తించి అట్టివారిని తాము ప్రభుత్వ వాహనాలలోనే ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరుగుతుందని ఆమె అన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయవలసినదిగా ఆమె అన్నారు.బాధితులు ఎవరైనా ఉంటే తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేయవలసిందిగా సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో చిన్నారుల వైద్య సేవలు అందించే విభాగాన్ని సందర్శించి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు,వారితో సమయాన్ని పంచుకున్నారు. వైద్య అధికారులు,సిబ్బందితో సమీక్ష నిర్వహించి, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి (ఇన్చార్జి)ఎస్.కె.జానీభాషా,జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ కుమారి ,డి.ఇ.ఐ.సి ప్రోగ్రాం ఆఫీసర్ డా డి.హరి చంద్రప్రసాద్ ,పిల్లల వైద్యురాలు డా. ఇంద్రజ ,డి. ఇ. ఐ. సి. గవర్నమెంటు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవినీతి లేని నాణ్యమైన వైద్యం

**- డాక్టర్లు, సిబ్బంది కొరతను తీర్చండి - ఎమ్మారై స్కానింగ్, టెస్టు హాస్పటల్‌లోనే చేసేలా సౌకర్యం కల్పించాలి**

**- అవినీతి ఆరోపణలు అవకతవకలపై పిర్యాదు అందజేత**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మంగళవారం రాజమహేంద్రవరం స్థానిక సెంట్రల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుచున్న అవినీతి,డాక్టర్ల నిర్లక్ష్యం,అవినీతి లేని నాణ్యమైన వైద్యం ప్రజలందరికీ అందించాలని ప్రజల తరపున తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలియజేయడం జరిగింది. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ డెంట్ సూర్యప్రభని కలిసి హాస్పిటల్లో జరుగుతున్న అవినీతి ఆరోపణలు అవకత వకలపై కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ మార్చరీలో డెడ్ బాడీ కుటుంబీకు లకుఅందజేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని అంబులెన్స్ యజమానులు రింగుగా ఏర్పడి ప్రజలను దోపిడీ చేస్తున్నారని వీల్ చైర్ లో పేషెంట్ ని హాస్పిటల్ లోపలికి తీసుకు వెళ్లడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పేషెంట్లకు మందులు సరిగా ఇవ్వడం లేదని డాక్టర్లు సరిగా సమయానికి లేకుండా డ్యూటీ చేయడం, పేషంట్లను ప్రైవేట్ హాస్పిటల్ లేదా సొంత క్లినిక్స్‌కి రిఫర్ చేస్తున్నారని,డయాలసిస్ ఎంఆర్ఐ స్కానింగ్ వెంటిలేటర్స్ వంటి ఎక్విప్మెంట్ సరిగా పనిచేయడం లేదని, డబ్బులు ఇచ్చిన వారికి మాత్రమే టెస్టులు చేసి రిపోర్టు ఇస్తున్నారని, హాస్పిటల్లో రేడియాలజిస్ట్‌ల కొరత ఎక్కువగా ఉందని, హాస్పిటల్లో మెడికల్ షాప్ కోసం రాజమండ్రి సిటీ, రూరల్ ఎమ్మెల్యేలు దెబ్బలాడుకోవడం హాస్యాస్పదంగా ఉందని, రాజమండ్రి సిటీ రూరల్ ఎమ్మెల్యేలు పోగొట్టిన మెడికల్ కాలేజీ పీ.జీ సెంటర్‌ని తక్షణం వచ్చేటట్టు ఎమ్మెల్యేలు చూడాలని, ప్రైవేట్



కార్పొరేట్ కాలేజీ హాస్పిటల్స్‌కి తొత్తులుగా మారవద్దని కోరినారు. ఈ ధర్నా కార్యక్రమంలో అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, మోతా శారద,బెజవాడ రంగారావు,దేశి రెడ్డి బలరాం నాయుడు, బి చంద్ర రావు, బిల్డర్ బాబి, దొంతుపల్ల రామ్ కుమార్, డాక్టర్ వడియార్, డాక్టర్ వడియార్ శ్రీనివాస్, కిషోర్ జైన్, నిడదవోలు ఎంవి భద్రం, మురళి, కొవ్వూరు బుచ్చిబాబు, సాక పుల్లారావు, బర్రె సుబ్రహ్మణ్యం, ఉమాదేవి, తోపాటు తూర్పుగోదావరి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు మృత్యువాత..

**- పాఠశాలలలో ఉన్న పిల్లలకు కోడిగుడ్లను అందించడం నిలుపుదల చేయండి**

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** బర్డ్ ఫ్లూ కారణంగా కోళ్లు మృత్యువాత పడుతున్న నేపథ్యంలో వారం రోజులపాటు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సాంఘిక, వెనుకబడిన తరగతుల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలలో ఉన్న పిల్లలకు కోడిగుడ్లను అందించడం నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ జిల్లాస్థాయి అధికారులతో కలిసి తహసిల్దార్లు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి బర్డ్ ఫ్లూ వ్యాప్తిపై సమీక్షించారు. జిల్లాలో వివిధ మండలాలలో 18 కమర్షియల్ పౌల్ట్రీలలో సుమారు 57 లక్షలకు పైగా కోళ్లు ఉన్నాయని.. ఇప్పటివరకు అయితే బర్డ్ ఫ్లూ జిల్లాలో గుర్తించబడలేదని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. బర్డ్ ఫ్లూ సోకితే కోళ్లన్నీ ఒక్కసారిగా చనిపోతాయని.. అలా చనిపోయిన కోళ్లను వైరస్ వ్యాప్తి చెందకుండా భూమిలో పూడ్చిపెట్టాలని కలెక్టర్కు వివరించారు. అధిక ఉష్ణోగ్రతలలో ఈ వైరస్ బ్రతకలేదని.. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వైరస్ ప్రభావం తగ్గవచ్చు అని అధికారులు తెలిపారు.

తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాలో కోళ్లలో బర్డ్ ఫ్లూ వైరస్ నిర్ధారణయిన నేపథ్యంలో జిల్లాలో బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందకుండా అధికారులు పౌల్ట్రీ యజమానులను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలాన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు ,అన్ని పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో వారం రోజులపాటు కోడిగుడ్లను అందించడం నిలిపివేయాలన్నారు. గర్భిణీలకు ,బాలింతలకి ఇప్పటికే సరఫరా చేసిన గుడ్లను బాగా ఉడికించి తినేలా అవగాహన కల్పించాలన్నారు. మాంసం దుకాణాలలో మాంసాన్ని విక్రయించే వారు వైరస్ బారిన పడే అవకాశం ఉన్న నేపథ్యంలో మాస్కులు, చేతికి గ్లౌజులు, రక్షణ సామాగ్రి ధరించే విధంగా రెవెన్యూ డివిజనల్ అధికారులు, పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు చర్యలు చేపట్టాలన్నారు. వ్యక్తులు, సామాజిక మాధ్యమాలు ద్వారా, ఏ విధంగానైనా అధిక సంఖ్యలో కోళ్లు చనిపోతున్నాయని వార్త తెలిస్తే వెంటనే జిల్లా యంత్రాంగానికి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మూర్తి, పిడి ఐసిడిఎస్ బి శాంతి కుమారి, డి ఎం మం హెచ్ ఓ దుర్గారావు దొర, మండలాల నుంచి ఎంపీడీవోలు తహసిల్దారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

**60 మంది హెూంగార్డ్‌లకు**

# స్టడీ-మెటీరియల్ అందజేసిన ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లాలో ఈ జనవరి నెలలో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలలో 60 మంది హెూంగార్డ్స్ ఉత్తీర్ణత సాధించారు. ఈ 60 మంది హెూంగార్డ్స్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షకు కావలసిన 13 పుస్తకములు కలిగిన స్టడీ- మెటీరియల్ ను కాకినాడ శ్యాం ఇన్స్టిట్యూట్ అధినేత శ్రీ శ్యాం ఉచితంగా ఇచ్చారని ఈ మెటీరియల్ 60 మంది హెూంగార్డ్స్ కి ఈ బుక్స్ అందజేశామని ఈ స్టడీ- మెటీరియల్ అందించిన పోలీస్ ఎస్పై, కానిస్టేబుల్స్ రిక్రూట్మెంట్ శిక్షణ సంస్థ అయిన కాకినాడ శ్యామ్





ఇన్స్టిట్యూట్, అధినేత శ్యాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.తమకు ఉచితంగాఎగ్జామ్స్ మెయిన్స్ బుక్స్ కిట్ అందచేసినందుకు హెూంగార్డ్స్ జిల్లా ఎస్పీ బిందు మాధవకు, శ్యాంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్ డి పి ఓ , ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ పాటిల్, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీహరి మరియు ఆర్ ఐ హెూం గార్డ్సనరసింహమూర్తి పాల్గొన్నారు.

# పేరాబత్తుల రాజశేఖర్‌ని అఖండ మెజార్టీతో గెలిపించండి

**- యువనాయకులు బండారు సంజీవ్**

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పేరాబత్తుల రాజశేఖర్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామం జడ్ పి హెచ్ స్కూల్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో యువనాయకులు బండారు సంజీవ్ పాల్గొనడం జరిగింది. పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కూటమి నాయకులు,కార్యకర్తలతో కలసి ఆయన కోరారు ఆయన వెంట నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయవాది స్వతంత్ర సమరయోధుడు శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం గ్రామంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గూడవల్లి రాంబాబు మాట్లాడుతూ హిందూ రాష్ట్ర సిద్ధాంతకర్త భారతీయ జన సంఘం పూర్వ నాయకులు జాతీయవాది స్వతంత్ర సమరయోధుడు శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి ఘనంగా నిర్వహించడమే కాదు ఆయన సిద్ధాంతాలను పాటించాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చేకూరి రమేష్ వర్మ శ్రీనివాస్ చౌదరి దేదీప్ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన చోడే సోదరులు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మండపేట కు చెందిన వైసిపి నాయకులు చోడే సోదరులు కలిశారు.తాడేపల్లిలోని వైఎస్ నివాసంలో వైఎస్సార్‌సీపీ డాక్టర్స్ సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ చోడే సత్యకృష్ణ, మండపేట నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ శ్రీకృష్ణలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యువజన విభాగం కన్వీనర్‌గా తనకు కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల జగన్‌కు శ్రీకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.తమ ఇంటికి రావాలని జగన్‌ను ఆహ్వానించగా జిల్లాల పర్యటనలో భాగంగా మండపేట వచ్చినప్పుడు వస్తానని చెప్పినట్టు సత్యకృష్ణ, శ్రీకృష్ణలు మీడియా కు తెలిపారు.



## రబీ సాగులో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రబీ సాగులో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమలాపురం కలెక్టరేట్‌లో వ్యవసాయం, ఇరిగేషన్, డ్రెయిన్స్ అధికారులతో కలెక్టర్ సమావేశమై క్షేత్రస్థాయిలో రబీ సాగులో రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అల్లవరం, ఉప్పలగుప్తం, మామిడికుదురు, ముమ్మిడివరం మండలాల్లో శివారు భూముల్లో సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. వ్యవసాయం ఇరిగేషన్ రైన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నీటి వినియోగదారుల సంఘాల సభ్యులతో సమావేశమై ఏ ఏ ప్రాంతాల్లో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారో గుర్తించాలన్నారు. ప్రస్తుతం వంతుల విధానంలో సాగునీరు అందిస్తున్నామని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్కు వివరించారు. వంతుల విధానం లో భాగంగా ఏఏ ప్రాంతాలలో ఎప్పుడెప్పుడు సాగునీరు అందుతుందో రైతులకు ముందస్తుగానే సమాచారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు సమన్వయం చేసుకొని రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో సాగునీటి సరఫరాలో తలెత్తుతున్న ఇబ్బందులను గుర్తించి ఫిబ్రవరి 13 లోపు క్రాస్బండ్లు ఏర్పాటు అవసరం ఉన్న డ్రెయిన్లు,కాలువల వివరాలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి శ్రీనివాసరావు, డ్రైన్స్ డిఈఈ కిషోర్, వ్యవసాయం, ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే

# లీగల్ సెల్ ఊరుకోదు...

**- కార్యకర్తలకు అండగా కార్యాలయంలో అందుబాటులో ఉంటా..**
**- లీగల్ సెల్ కన్వీనర్ టీవీ గోవిందరావు**




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట నియోజకవర్గంలో కూటమి బాధితుల న్యాయపరమైన సమస్యలను తాను పరిష్కరిస్తానని వైసిపి నియోజకవర్గం లీగల్ సెల్ కన్వీనర్ గా నియమితులైన టీవీ గోవిందరావు తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మూడవ పర్యాయం తనను లీగల్ సెల్ చైర్మన్ గా ఎంపిక చేసిన శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులకు తన కృతజ్ఞతలు తెలిపారు. మండపేట నియోజకవర్గ మండలాలు మరియు మున్సిపాలిటీలలో కూటమి బాధితులు మండపేట పార్టీ ప్రధాన కార్యాలయానికి వస్తే తాను వివిధ కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ కేసులు పరిష్కరించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ త్రిమూర్తులు సూచన మేరకు ప్రతిరోజు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని ఆయన వివరించారు.

**మండపేట పట్టణంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటుకు కృషి**

రాష్ట్రంలో దాదాపు అన్ని నియోజకవర్గాల్లో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఉన్నాయని గోవిందరావు అన్నారు అయితే మండపేట అసెంబ్లీ నియోజకవర్గానికి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లేదన్నారు. మండపేట పట్టణం మరియు సమీప గ్రామాల ప్రజలకు తమ న్యాయ సమస్యలను పరిష్కరించడానికి మండపేటలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు శాసనమండలి సభ్యులు తోట త్రిమూర్తులు ద్వారా రాష్ట్ర న్యాయ శాఖామంత్రి ఎన్ఎండి ఫారుక్ కు త్వరలో ఒక వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గతంలో ముఖ్యమంత్రి స్వయం సహాయక సంఘాలకు రేషన్ దుకాణాలు కేటాయించారని అయితే వాటిని తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలు లీగల్ సెల్ తిప్పి కొట్టిందన్నారు నేడు జిల్లాలో కొత్త రేషన్ షాప్ డీలర్లు నియామకానికి ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా వాటిపై హైకోర్టు స్టే విధించిందన్నారు ఫలితంగా జిల్లాలో నూతన రేషన్ షాప్ నియామకాలు ఆగిపోయాయని గోవిందరావు తెలిపారు

## ఉచిత మెగా మెడికల్ క్యాంపు




**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలం గంగలకుర్రు, మోరంవారి పాలెం, లయన్ అరిగెల రాంబాబు, అరిగెల కోనసీమ బృందావనం రిసార్ట్ నందు లయన్ క్లబ్ సభ్యులు లయన్ ఆరిగెల బలరామూర్తి సహకారంతో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మెడివిన్ హాస్పటల్ వారి పర్యవేక్షణలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది . ఈకార్యక్రమంలో ఈసీజీ, బి.పి, బ్లడ్ షుగర్, కంటి పరీక్షలు సుమారు 150 మందికి పరీక్షించడం జరిగింది ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో పది మందికి కంటి ఆపరేషన్ గుర్తించి వారిని కిమ్స్ హాస్పటల్ కి సిపార్సు చేయడం జరిగింది. 30 మందికి ఉచితంగా లయన్ క్లబ్ సభ్యుల సహకారంతో కళ్ళజోళ్ళు ఇవ్వడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాల్, లయన్స్ క్లబ్ కార్యదర్శి మద్దెల వెంకటేశ్వరరావు, ఐ విజన్ ట్రెజరర్ లయన్ జంపన సుమన్ వర్మ, లయన్ గుర్రం రామకృష్ణ, లయన్ పెనుమాల చిట్టిబాబు, లయన్ బెహరా హనుమంతరావు,లయన్ సుధా గణపతి, లయన్ బూరగాయల శివరామకృష్ణ, లయన్ అకుల వెంకటేశ్వరరావు, లయన్ గుమ్మల్ల తాతయ్య కాపు, లయన్ పట్నల రమణ, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు బొరుసు బుజ్జి, ఈతకోట నాగరాజు, ఆరిగెల నానీ గ్రామ పెద్దలు, కిమ్స్ వైద్య సిబ్బంది, అయువు భరోసా ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల గెలుపే లక్ష్యం

**- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్**




**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఆలమూరు మండల జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం మండలం పార్టీ అధ్యక్షుడు సూరపురెడ్డి సత్య అధ్యక్షతన ఆలమూరులో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా ఉన్న పేరాబత్తుల రాజశేఖర్ భారీ విజయంతో గెలుపొందే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. గ్రామాలలో ఉన్న పట్టభద్రుల ఓటర్ల వివరాలు సేకరించి వారిని ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో పాల్గొని పేరాబత్తులకు ఓటు వేయించాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో కూటమి పార్టీలతో సమన్వయంతో ముందుకు సాగాలని జనసైనికులకు సూచించారు. పార్టీ కార్యకర్తలకు తాను ఎప్పుడు అండగా నిలుస్తానని బండారు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు. ఆలమూరు జనసేన మండల అధ్యక్షులు సురపరెడ్డి సత్య.చింతలూరు జనసేన నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, గారపాటి త్రిమూర్తులు, సలాది జయప్రకాష్ నారాయణ (జెపి),తోట వెంకటేశ్వర్లు, నల్లా వెంకన్న, కొత్తపల్లి నగేష్ నాయుడు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, అడబాల వీర్రాజు పడాల అమ్మిరాజు, సిరిగినీడి పట్టాభి, చల్లా బాబి, డిపి.రావు, గుత్తుల నాగేశ్వరరావు, శీలం వెంకట రమణ, దేశభక్తుల సత్యనారాయణ, చల్ల వెంకటేశ్వరరావు, దాసి మోహన్,దాసరి వీర పండు, కర్రీ సత్యనారాయణ, సాయిబాబా, సోమశేఖర్, సుబ్రహ్మణ్యం, బలగం శివ, శ్రీపతి వీర వేణి,రాయమ్మ, మండల నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లాలో ఎంబీబీఎస్ విద్యార్థి ఆత్మహత్య

**కాకినాడ జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో దారుణం చోటు చేసుకుంది. కాకినాడ జిల్లాలోని రంగరాయ మెడికల్ కాలేజ్‌లో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థి కాలేజీ హాస్టల్ గదిలో విగత జీవిగా కనిపించాడు. గదిలో తలుపులు వేసుకున్న విద్యార్థి.. ఎంతకూ తలుపులు తీయకపోవడంతో తోటి విద్యార్థులు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఫ్యానుకు ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. మెడికల్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వెంటనే తోటి విద్యార్థులు హాస్టల్ సిబ్బందికి, తండ్రికి సమాచారం అందించారు. పోలీసులకు సమాచారం తెలియడంతో ఘటనాస్థలికి చేరుకుని విద్యార్థి మృతదేహాన్ని కిందకు దించారు. తన గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ జిల్లాలోని రంగరాయ మెడికల్ కాలేజీలో ఆర్ఎంసీ బాయ్స్ హాస్టల్‌లో రావూరు సాయిరాం(22) ఆత్మహత్య చేసుకున్నాడు. సాయిరాం ఎంబీబీఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఫ్యాన్‌కు వేలాడుతూ యువకుడు కనిపించాడు. ఇది గమనించిన విద్యార్థులు తక్షణమే కాలేజీ సిబ్బందికి తెలియజేసి స్థానికంగా ఉన్న ఆస్పత్రికి హుటాహుటిన తీసుకువెళ్లారు. ఆస్పత్రికి తీసుకెళ్లే సమయానికే విద్యార్థి మృతి చెందాడు. విద్యార్థి మృతిచెందినట్లు ఆస్పత్రి వైద్యులు ధ్రువీకరించారు. అయితే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## ప్లాస్టిక్‌రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

**- ప్రజలందరూ దీనికి సహకరించండి**
**- కమిషనర్ టీవీ రంగారావు**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టణ పరిధిలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేదించాలని పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట లోని పలు వార్డుల్లో మంగళవారం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బజారు నుండి కూరగాయలు నిత్యావసర వస్తువులు తెచ్చుకోవడానికి క్లాత్ బ్యాగ్స్ వినియోగించాలని పేర్కొన్నారు. ఫంక్షన్లలో ప్లాస్టిక్ గ్లాసులు బదులుగా పేపర్ గ్లాసులు వినియోగించాలని కోరారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా బహిష్కరించాలని కోరారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. మండపేట పురపాలక సంఘ పరిధిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెప్మా సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది మెప్మా ఆర్.పి లు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు ఇచ్చే విధంగా అవగాహన కల్పించారు. డ్రైనేజీ లలో చెత్త వేయకూడదని పేర్కొన్నారు. దానివలన దోమలు పెరిగి డెంగ్యూ మలేరియా జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నదనీ హెచ్చరించారు. ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి లో టెర్రస్ గార్డెన్, కిచెన్ గార్డెన్ ప్రాధాన్యత ఇచ్చి ఆర్గానిక్ కూరగాయలను పండించుకోవాలని పేర్కొన్నారు.

### ఆంజనేయ స్వామి వారి 18వ వార్షికోత్సవంలో

## పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ 18వ వార్షికోత్సవంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి వెళ్లి కమిటీ సభ్యులతో పాటు ఆయనే స్వయంగా భక్తులకు వడ్డించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా కొవ్వూరు గోష్పాదక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్డీవో రాణి సుస్మిత ఆదేశించారు. మహాశివరాత్రికి గోష్పాదక్షేత్రంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహాశివరాత్రికి గోష్పాదక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అధి కారులు సమన్వయంతో ముం దస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. స్నాన ఘట్టాల్లో నాచు ను, ఇసుక మేటలను తొలగించి ఘాట్లను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జల్లు స్నానాలు ఏర్పాటు చేయాలన్నారు. నదిలో ప్రమాదాలు జరగకుండా మెస్‌లు, పడవులు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆర్డీవో సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తుతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే డివిజన్ పరిధిలోని వేగేశ్వరపురం, తాళ్లపూడి, ప్రక్కిలంక, వాడపల్లి, సిద్ధాంతం, పెండ్యాల, ముక్కామల గోదావరి స్నానఘట్టాలను శుభ్రపరిచి, విద్యుత్ లైటింగ్, పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించాలని డివిజనల్ పంచాయతీ అధికారికి వివరించారు. అన్ని శాఖలను సమన్వయం చేసుకుని భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తిచేయాలని తహశీల్దార్ దుర్గాప్రసాద్‌ను ఆదేశించారు. అయితే శివరాత్రి ఏర్పాట్లకు ఎటువంటి నిధులు లేవని భారంగా మారుతుందని అధికారులు తెలియజేశారు. దీనిపై క్షేత్రంలోని సుమారు 14 దేవాలయాలు ఉన్నా యని వారంతా ఖర్చును భరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్, పట్టణ ఎస్ఐ కె.జగన్మోహనరావు, ఏజీఆర్‌బీ ఏఈ జి.మణికంఠరాజు, ఎలక్ట్రికల్ ఏడీఈ ఎం.కృష్ణనాయక్, టౌన్ ఏఈ డి.జగదీశ్వరరావు, రూరల్ ఏఈ సీహెచ్ శ్రీనివాసరావు, మున్సిపల్ మేనేజర్ పి.సాయిబాబు, అగ్నిమాపక శాఖాధికారి ఏవీ ఎస్ఎన్ఎస్. వేణు, శివాలయం అర్చకులు మానేపల్లి శ్రీనివాసరావు, ఎస్.ధర్మరాజు, మత్స్యశాఖ, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ దాడులలో
# బెల్టు షాపు నిర్వాహకుల ఆరెస్ట్

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ మండలం లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో బెల్ట్ షాపు నిర్వాహకులు అరెస్టు అయ్యారు. వివరాల ప్రకారం సర్పవరం గ్రామంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న నూతల పాటి రాఘవ ఆరు మద్యం బాటిల్స్ తో ఎస్సై ఎం వి వి కుమార్ ఆధ్వర్యంలో మహిళను మద్యం బాటిల్స్ తో పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎస్సై ఎం వి వి బి కుమార్, మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొనట్లు కాకినాడ నార్త్ ఎక్సైజ్ సీఐ కె రామ్మోహన్‌రావు తెలిపారు.



## పేకాట శిబిరంపై
# పోలీసుల దాడి

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాలతో తొండంగి మండలం పైడికొండ గ్రామములో పేకాట ఆడుతున్న వారిపై తొండంగి ఎస్సై జగన్ మోహన్, తన సిబ్బందితో దాడి చేసి, 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రు.10, 720/- రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతూ పట్టుబడిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు.







# ఏపి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ విశిష్ట సంఖ్యల నమోదు తప్పనిసరి

## - రైతు పథకాలకు 11 అంకెల విశిష్ట సంఖ్య ఒక్కటే ప్రామాణికం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ప్రభుత్వంలోని వివిధ పథకాలకు అర్హత పొందేందుకు ఏపి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లో విధిగా నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి పడాల గాంధీ రైతులకు సూచించారు. ఈ నమోదు ప్రక్రియను ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయశాఖ సహాయకులు ఉచితంగా పూర్తి చేస్తారని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం నెల్లిపూడి రైతు సేవా కేంద్రంలో ఆయన మంగళవారం ఏపి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లో నమోదును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. ప్రతీ ఒక్క రైతూ కూడా ఏపి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లో విధిగా నమోదు చేయించు కోకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారు అన్నారు. రైతుల ఫోన్ నంబర్లు గనుక ఆధార్ తో లింక్ అవ్వకపోతే ఆ లింకు నమోదుకు రైతులు వెంటనే తమ ఆధార్ కార్డులను సెల్ ఫోన్లను వెంటనే మీ సేవా కేంద్రాలకు పట్టుకెళ్లి ఆధార్ కు ఫోన్ నెంబరు లింకు నమోదు చేయించుకుని రావాలని సూచించారు. అలా ఆధార్‌కు ఫోన్ నెంబరు లింకు చేయించు కున్న వెంటనే రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డులు, ఆధార్‌కు నెంబర్ లింకైన ఫోన్లను వెంట బెట్టుకుని ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులను పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, భూమి హక్కు పత్రాలు, బ్యాంక్ పాస్ బుక్ మొదటి పేజీ కాపీలు, డ్రైవింగ్ లైసెన్సులు, ఓటర్ ఐడి కార్డులు, పాన్ కార్డులు, పాస్‌పోర్టు కాపీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజికవర్గాల విషయంలో కుల ధృవీకరణ పత్రాలు వంటి ఏవైనా ఆధారాలతో సంప్రదిస్తే వారు ఆయా రైతుల వివరాలను ఏపి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ వెబ్ సైట్లో ఉచితంగా నమోదు చేస్తారు అన్నారు. నమోదు అయ్యాక ప్రతీ రైతులను గుర్తించడానికి ఒక్కో రైతుకు 11 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని ఆయన వెల్లడించారు.

**ఇక రైతులకు 11 అంకెల విశిష్ట సంఖ్యల కేటాయింపు ...**

రైతన్నలకు ఆధార్ కార్డుల తరహాలో 11 నెంబర్ల విశిష్ట సంఖ్యలను కేటాయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. రైతు సేవా కేంద్రాల్లో 'ఫార్మర్ రిజిస్ట్రీ' పేరుతో రైతుల వివరాలు సేకరిస్తున్నారు. ముందుగా కర్నూలు, నంద్యాలలో ఏడుగురు రైతుల వివరాలను ఫార్మర్ రిజిస్ట్రీలో నమదు చేసి విశిష్ట గుర్తింపు సంఖ్యలను కేటాయించారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఆధార్ నెంబర్ లింక్ అయిన మొబైల్ నెంబర్, పట్టాదారు పాసుపుస్తకం తీసుకుని గ్రామంలో రైతు సేవా కేంద్రానికి వెళ్తే అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేస్తారు. రైతుల మొబైల్ కు మూడుసార్లు ఓటీపీ వస్తుంది. వీటిని నమోదు చేసిన తర్వాత 11 అంకెల ప్రత్యేక గుర్తింపు నెంబర్ వస్తుంది. గ్రామంలో అందుబాలో లేని రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని ఫోన్ లో సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవచ్చు. ఆధార్, 1-బి అడంగల్లో రైతు పేరు సరిగ్గా ఉంటే వెంటనే 11 అంకెల అడంగల్లో, ఆధార్‌లో రైతు పేరు 80 శాతం పోలితే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. వివరాలు 60-80 శాతం మేరకే సరిపోలితే వీఆర్వో లాగిన్‌కు వెళ్తుంది. 60 శాతానికంటే తక్కువగా రైతు పేరు వివరాలు సరిపోలని పరిస్థితి ఉంటే పరిశీలనకు తహసీల్దారు లాగిన్‌కు వెళ్తుంది. అధికారులు పరిశీలించి అంతా సరిగా ఉందని భావిస్తే రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు.

## దేశవ్యాప్తంగా పరీక్ష పే చర్చ కార్యక్రమంలో
# ప్రధానితో వివిధ రాష్ట్రాల విద్యార్థులు





**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ పరీక్ష పే చర్చా కార్యక్రమాన్ని విద్యార్థులతో వారి యొక్క అనుభవాలను పరీక్షా సమయంలో వారు ఎదుర్కొంటున్న ఒత్తిడి అలాగే వారు సాధించిన మార్కులు ఎన్ని వచ్చినప్పటికీ పోటీ తత్వంలో ఏ విధంగా మెలగాలి అనే చర్చ పై విద్యార్థులు అనేక రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రశ్నలను కూడా ప్రధాని మోడీ కి సంధించడం జరిగింది. అయితే ప్రధాని మోడీ తన అనుభవాన్ని అంతటినీ రంగరించి వారి యొక్క పరీక్షా సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలను అలాగే ఆరోగ్యపరమైన, వాతావరణ పరమైన, మార్కులు పరంగా ఒత్తిడి తట్టుకుని ఏ విధంగా వ్యవహరించాలి అలాగే ప్రకృతితో మనం మమేకం అవ్వాలని ఉదయాన్నే లేవగానే ఈ భూమాత కి నమస్కరించి మన దినచర్య ప్రారంభించాలని అలాగే మనం యోగా లాంటి ప్రాణాయామం లాంటి చేయడం ద్వారా మనలో మరింత ఆత్మ విశ్వాసము పెరుగుతుందని తద్వారా ఒత్తిడి ని అదికమించవచ్చని. అనేక విషయాలపై వారికి అవగాహన కలిగించి జీవితంలో ముందుకు ఏ విధంగా సాగాలని విషయాలపై సవివరంగా చర్చించి మీకు ఎవరో ఒకరు ఆదర్శవంతులు మిమ్మల్ని ముందుకు నడిపించే వాళ్లైన , తల్లిదండ్రులైనా మీకు మోటివేటర్స్ అలాగే నాకు ఈ దేశంలో 140 కోట్ల మంది ప్రజలు నా యొక్క మోటివేటర్స్ గా తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని కాకినాడ రూరల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నందూరి సత్తిబాబు ఆధ్వర్యంలో పండూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో వీక్షించడం జరిగింది అలాగే స్కూలు విద్యార్థులతో అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది కార్యక్రమానికి పార్లమెంట్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి రామకృష్ణ, నక్క రాజు , పల్లా ముత్తా రావు తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి

**- రూ.9.87 లక్షల నగదు - 112 కోడి పుంజులు**
**-119 మంది అరెస్ట్**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగి పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాల శిభిరంపై ఆదివారం రాత్రి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. జి వేమవరం పంచాయతీ గండి వారి పాలెంలో పందెం కోళ్ల పెంపకం కేంద్రంలో పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు మూకుమ్మడి దాడులు నిర్వహించారు. ఆ వివరాలను కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్(ఎఎస్ పి) మనీష్ దేవరాజ్ పాటిల్ కోరంగి పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఆదేశాల మేరకు జి. వేమవరంలోని గండి వారి పాలెం గ్రామంలో పెంకె రాంబాబు (చొల్లంగి రాంబాబు) మామిడి తోటల్లో కోడి పందాల శిబిరంపై కోరంగి ఎస్ఐ పి. సత్యనారాయణ ఆద్వర్యంలో వివిధ స్టేషన్లకు చెందిన పోలీసులు స్పెషల్ పార్టీ బృందాలు ఈ దాడుల్లు నిర్వహించామని తెలిపారు. ఈ దాడులలో 119 మంది పందెం రాయుళ్లను అరెస్టు చేసి రూ. 9.87లక్షల నగదు, 112 పందెపు కోళ్లు,5 కార్లు, 21 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్టు చేసిన వారితో పాటు నిర్వాహకుడు రాంబాబు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కోరంగి ఎస్ఐ పి సత్యనారాయణ సమావేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉంటే కోడిపందాలు చూడడానికి వెళ్లిన అనేకమంది ఈ కేసులో ఇరుక్కున్నట్లు తెలిసింది.



# గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురి కారాదు : డాక్టర్ చప్పిడి



**కాకినాడ రూరల్ (కరప), విశ్వం వాయిస్ న్యూస్:** గర్భిణీ స్త్రీలు మానసిక ఒత్తిడికి గురికారాదని సమతుల్యమైన ఆహారం తీసుకుని చిన్నపాటి వ్యాయామాలు కూడా చేయాలని అలియన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్ పర్సన్ మరియు రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కరప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పద్మారం అలయన్స్ క్లబ్ అధ్యక్షులు పెంకేసేవ కోశాధికారి వీరభద్రరావు ఆధ్వర్యంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ గవర్నర్ అల్లె వనం శ్రీనివాసరావు హాజరై క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలు డాక్టర్ని సంప్రదించి వారి సూచనల మేరకు పలు జాగ్రత్తలు తీసుకొని మంచి ఆహారాన్ని కూడా తీసుకోవాలని చెప్పారు కార్యక్రమంలో డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంచివాడు మృదుస్వభావి శ్రీ పేరా బత్తుల రాజశేఖర్ పోటీ చేయుచున్నారు కావున ఓటు ఉన్న పట్టబదులందరూ వారిని సమర్థించి ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటును చేయాలని కోరారు కార్యక్రమంలో నులుకుర్తి వెంకటేశ్వరరావు టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న మండల మహిళా అధ్యక్షులు వెంకటలక్ష్మి జనసేన మండల అధ్యక్షులు బండారు మురళి ముద్రగడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యానికి ముదునూరి విరాళం రూ.5 వేలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామనికి చెందిన ధారా కుమారి కుమారుడు నవీన్ కాలికి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. నవీన్ కుటుంబాన్ని నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎం.ఎం.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు సోమవారం ఉదయం సందర్శించారు. నవీన్ ని పరామర్శించి ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొన్నారు. నవీన్ ఆరోగ్యం చేకూరేందుకు అవసరమైన అనంతర వైద్య సేవలకు వినియోగించు కునేందుకు అవసరమైన రూ.5000 లను ఆర్థిక సహాయాన్ని కృష్ణంరాజు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నానిపల్లి చంటి, కోలా తాత బాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, నల్ల వెంకటేష్, యాళ్ల ఏసు, ముదాత ఏసు, జువ్వల ముసలి, శ్రీను, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లప్రోలు నందు రూ.1,16,025/- విలువ గల
# 2,550 కేజీల పిడిఎస్ రైస్ స్వాధీనం

**- కేసు నమోదు, ఒకరు అరెస్ట్**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా అవుతున్నాయని సమాచారం మేరకు పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ మరియు గొల్లప్రోలు రెవెన్యూ సిబ్బంది మరియు పౌర సరఫరాల శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో దాడి చేయగా 2,550 కేజీల అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. సదరు బియ్యమును AP 39 UG 4353 నంబర్ గల అశోక్ లేలాండ్ బడా దోస్త్ వ్యాన్ పై అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి కర్రీ కృష్ణ పై సి ఎస్ డి టి పిఠాపురం వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చట్టరీత్య కేసు నమోదు చేసినారు. కర్రీ కృష్ణను అదుపులోకి తీసుకుని కేసును గొల్లప్రోలు ఎస్సై ఎన్ రామకృష్ణ దర్యాప్తు చేయుచున్నారు.

## గుంతలు లేని నియోజకవర్గంగా
# కాకినాడ రూరల్ తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే నానాజీ**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** గత కొన్ని సంవత్సరాలుగా రహదారులు అభివృద్ధి చేయకపోవడంతో ప్రధాన రహదారులన్నీ గుంతల మయంగా మారాయని ఈ రోడ్లను త్వరలోనే అభివృద్ధి చేయనున్నట్లు కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. స్థానిక గుడారిగుంట ఎమ్మెల్యే కార్యాలయంలో రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఎమ్మెల్యే నానాజీకి సర్పవరం జంక్షన్ నుండి ఏపీఎస్పీ వరకు గల ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా ప్రధాన రోడ్లను మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల మధ్య అభివృద్ధి సాధించాలంటే సురక్షితమైన రోడ్లు ఎంతైనా అవసరమన్నారు. తన నియోజకవర్గ పరిధిలో గుంతలు ఉన్న రోడ్లను మరమ్మతులు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. త్వరలోనే సర్పవరం జంక్షన్ నుండి అచ్చంపేట జంక్షన్ వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టనున్నట్లు నానాజీ తెలిపారు.

## తాటిపర్తిలో ముగిసిన
## ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు

**గొల్లప్రోలు రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజానికి సందేశాన్ని ఇస్తూ, ప్రజలను ఆలోచింపజేసే విధంగా నాటికల పోటీల ప్రదర్శనలు సాగాయి. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలోని అపర్ణా కళాతోరణం బత్తుల మురళీకృష్ణ కళావేదికపై మార్కండేయ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 5రోజులు పాటు జరిగిన ఉభయ తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు సోమవారం తెల్లవారుజామున ముగిశాయి. చివరిరోజున గుంటూరు జిల్లా పొన్నూరు రసఝరి కళాకారులు ప్రదర్శించిన గురి తప్పిన వేట అందరిని ఆకట్టుకుం ది. మూలకథను మోదుగ సుధ అందించగా, వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు.

# ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలి




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం లోని రాపాక మరియు పురుషోత్తపట్నం గ్రామాలలో పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి కె సూర్య రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ భూమిగల ప్రతి రైతుకూ విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించడం ద్వారా వ్యవసాయ సేవలు సులభతరమవుతాయని, రిజిస్ట్రీ పోర్టల్లో వివరాలు నమోదు చేసిన తర్వాత భూమిగల ప్రతి రైతుకూ ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని అన్నారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాలు, ఇతర సబ్సిడీలు, సేవలు రైతులు పొందవచ్చునన్నారు. పీఎం కిసాన్ చెల్లిరపు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై సూక్ష్మ సేద్య పథకాలు, పంట రుణాలు, పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలుంటుందన్నారు. ఆధార్ నంబరు, ఆధార్ నంబరుతో అనుసంధానమైన ఫోన్ నంబరు, భూమి రికార్డు (పట్టాదారు పాసు బుక్) జిరాక్స్ తీసుకొని గ్రామ రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు.

# మిర్తిపాడు గ్రామంలో బర్డ్ ఫ్లూ పై అధికారులు అవగాహన సదస్సు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలోబర్డ్ ఫ్లూ కారణంగా మార్ని సత్యనారాయణ కు చెందిన పది వేల లేయర్ కోళ్లు చనిపోయాయి. దీనికి సంబంధించి మిర్తిపాడు గ్రామంలో కోరుకొండ సిఐ సత్య కిషోర్, సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాసరావు, వైద్యశాఖ అధికారి ఫణీంద్ర, పంచాయతీ సిబ్బంది గ్రామంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఏ విధమైన చికెన్, కోడిగుడ్లు అమ్మకాలు జరుపరాదని ఎవరు వీటిని తినవద్దని అవేర్నెస్ ప్రోగ్రాం ద్వారా ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. కోళ్ల ఫారం లో పనిచేసేవారు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని 10 కిలోమీటర్ల దూరంలో బఫర్ జోన్ గా ప్రకటించారని ఎక్కడ అమ్మకాలు సాగించవద్దని శానిటేషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఎమ్మార్వో శ్రీనివాసరావు తెలియజేశారు. పై అధికారులు సూచన మేరకు ఇక్కడ శానిటేషన్ వర్క్ జరుగుతుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.



## ఈ పి ఎఫ్ 95 పెన్షనర్స్ కు
# నెలకు రూ.9,000 పెన్షన్ ఇవ్వాలి

### - ఉచిత వైద్య సదుపాయం




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: ఆల్ పెన్షర్స్ అండ్ రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ఈరోజు ఢిల్లీలో జరిగే ధర్నాకు మద్దతుగా మంగళవారం ఈపీఫ్ ఆఫీసు ముందు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సోమేశ్వరరావు అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది.ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఎస్. మూర్తి,జిల్లా కార్యదర్శి బి.పూర్ణిమ రాజు, కోశాధికారి కే.ఎస్.వి.రామచంద్రరావు మాట్లాడారు. ఎస్.ఎస్.మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ ల కోసం పనిచేస్తుందని పేదల కోసం,కార్మికుల కోసం పెన్షనర్ ల కోసం పనిచేయడం లేదని కేంద్ర బడ్జెట్ లో ఈ పీ ఎఫ్ -95 పెన్షనర్స్ కోసం చేసింది ఏమీ లేదని చెప్పారు. ఈ.పీ.ఎఫ్.95 పెన్షన్ కు కనీస పెన్షన్ నెలకు రూ.9,000/- ఇవ్వాలని, హైర్ పెన్షన్ స్కీమ్ పెన్షనర్స్ అందరికీ అమలుచేసి పెన్షన్ పెంచాలని, సీనియర్ సిటిజన్స్ కు రైల్వే ప్రయాణం లో రాయితీ కల్పించాలని,ఈపీఎఫ్ -95 పెన్ష నర్స్ ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఈరోజు డిల్లీ లో జరిగే పెన్షనర్స్ ధర్నాకు తూర్పు గోదావరి జిల్లా నుండి 16 మంది హాజరయ్యారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏ పీ ఆర్ పి ఎ తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి టీ.ఎస్.ప్రభాకర్, సభ్యులు బి.రామ సత్యం,పీ.గంగా, ఆర్.రాంబాబు, ఏం. గంగాధర్, వై.శ్రీనివాస్ హాజరయ్యారు.

# గిరిజనుల జీవనాధారమైన 1/70చట్టం జోలికి రావద్దు

### - ఆదివాసి, ప్రజాసంఘాలు, నాయకులు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గిరిజనుల జీవనాదరమైన 1/70చట్టం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని గిరిజన, ఆదివాసీ, రైతు కూలీ, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా 11,12 తేదీల్లో జరుగుతున్నరాష్ట్ర వ్యాప్త "ఏజెన్సీ బంద్"సంఘీభావంగా రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ,అఖిల భారత రైతు కూలీ సంఘం పల్లా వెంకట్ నాయుడు మాట్లాడుతూ ఒకవైపు జి ఓ 3 లేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దూరమౌతున్న నేపథ్యంలో, మరో వైపు షెడ్యూల్డు గ్రామాల గుర్తిపు లేక అనేక, సరైన జీవన స్థితిగతులు కరువై అవస్థలు పడుతున్న గిరిజనులకు అడవి కి దూరం చేసి, బ్రతుకులు లేకుండా, అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలను చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసారు. 1/70 చట్టం రద్దు, సవరణ వంటి ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేసారు. నేడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పూనుకుందన్నారు ప్రభుత్వం తన దాడిని ఆదివాసీలపై ప్రధానంగా ఎక్కిపెట్టిందన్నారు అందులో భాగంగానే మధ్యభారతము,ఆంధ్ర,ఒరిస్సా సరిహద్దుల్లో ఉన్న కనీస సంపద నిక్షేపాలను స్వదేశీ,విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి అడవి నుండి ఆదివాసీలను గెంటి వేయడానికి అటవీ సంరక్షణ చట్టం 22 పేరుతో ముందుకొచ్చింది అన్నారు ఫారెస్టు, పోలీసు అధికారులకు విశిష్టమైన అధికారాలను కట్టబెట్టి ఆది వాసీలకు రక్షణగా ఉన్న వారి పక్షాన గొంతేచుచున్న విప్లవ ప్రజాస్వామిక బుద్ధిజీవులను అభివృద్ధి నిరోధకులుగా ప్రచారం చేస్తూ అణచివేయడానికి అన్ని రకాలుగా పూకుంటుంది ఆదివాసీలను అడవుల నుండి గెంటి వేయడం ద్వారా వారిని నిరాశలు చేయడమే కాకుండా పర్యావరణానికి పెనుముప్పు కలిగించేలా భారత ప్రజల సమస్యగా మారుతుంది అన్నారు అందువల్ల ఆదివాసీలపై దాడిని వారి ఒక్కరి సమస్యగా చూడకుండా భారత ప్రజల చూడాలన్నారు, ఆది వాసీలతో గొంతు కలిపి ఆదివాసీలు సాగిస్తున్న పోరా టాలకు ప్రజలందరూ అండదండలు అందించాలని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆదివాసీలపై సాగిస్తున్న మూకు ముడి దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని అన్నారు బుధవారం కూడాజరు గుతున్న " ఏజెన్సీ ఆదివాసి బందుకు బంద్" కు ప్రజలు, వాణిజ్య, వర్తక, వ్యాపారాలు అందరూ సహకారం అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికా, పిడిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహర్షి, గిరిజన, ఆదివాసి నాయకులు నూకరాజు, నాగన్న,అ ప్పారావు, నాగమణి, గౌరమ్మ, గిరిజన ఆదివాసీలు పాల్గొన్నారు.

# జి.వి సుందర్ చట్టసభల్లో ప్రశ్నించే గొంతు అవుతాడు



- ఎమ్మెల్సీగా గెలిపించండి
- డయాఫ్రమ్ వాల్ కు రాతి పలకలమీద పునాది వేయాలి
- గత పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలి
- పాతది కొట్టుకుపోవడానికి చంద్రబాబే కారణం
- మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పోలవరం పనుల పర్యవేక్షణ ప్రస్తుతం బాగానే ఉందని, సీడబ్ల్యూసీ దగ్గరుండి చూసుకుంటోందని అమలాపురం మాజీ ఎంపీ జి.వి.హర్షకుమార్ అన్నారు.రాజీవ్ గాంధీ కళాశాల సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసారైనా డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాత డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోవడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కారణమని విమర్శించారు.సీపేజీ తగ్గిస్తామనడం అసంభవమని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈసారి డయాఫ్రమ్ వాల్ పునాది రాతి పలకలమీద వేయాలని సూచించారు.సీడబ్ల్యూసీ కూడా ఇదే చెబుతోందని గుర్తు చేశారు.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన కుమారుడు జి.వి.సుందర్ ను గెలిపించాలని హర్షకుమార్ కోరారు.సుందర్ చట్టసభల్లో ప్రశ్నించే గొంతు అవుతాడని అన్నారు. ఈ ఎన్నికల్లో పిడిఎఫ్ ద్వంద్వ వైఖరిని ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోద్బలంతో పీడీఎఫ్ అభ్యర్థి దిండి వీర రాఘవులును పోటీకి దిగిన దింపారని ఆరోపించారు.ఈ ఎన్నికల్లో పీడీఎఫ్ కు గెలిచే ఉద్దేశం లేదన్నారు.ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన దిండి వీర రాఘవులును నిలబెట్టి తన కుమారుడు సుందర్ కు పడే ఓట్లు చీల్చాలనేది వారి వ్యూహమని అనుమానం వ్యక్తం చేశారు.సుందర్ ను గెలిపిస్తే ంప్రజలకు సేవ చేస్తాడని హర్షకుమార్ కోరారు.

# ఆశీర్వాదకరంగా జే.జే.ఏం అండ్ ఐ.ఓ.ఏం మినిస్ట్రీస్ క్రీస్తు రక్షణ సువార్త మహాసభలు

### ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన దైవజనులు
### దేవునినీ తెలుసుకుని బాప్తిసం తో క్రీస్తుని ధరించిన యువకులు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం నియోజకవర్గం మండలం, చోడవరం గ్రామంలో జే.జే.ఏం అండ్ ఐ.ఓ.ఏం మినిస్ట్రీస్ ఆద్వర్యంలో మూడు రోజులు క్రీస్తు రక్షణ సువార్త మహాసభలు మహిమకరంగా, షాలెం క్రీస్తు ఆరాధన మందిరం దైవజనులు పాస్టర్లు కుందూరు ఆశకుమార్,సంతోష్ కిరణ్ బ్రదర్స్ అండ్ ఫ్యామిలీ ఆద్వర్యం లో మహాసభలను ఘనంగా నిర్వహించారు. రేవ.ఆశకుమార్.కే అధ్యక్షతలో మూడు రోజులు దైవజనులు కుందూరు.సంతోష్ కిరణ్ ఆత్మీయ దైవవర్తమానం ప్రజలకు అందించారు. బ్రదర్ మోజెస్, షెర్లే మధురమైన సంగీతం అందించగా బ్రదర్.నిస్సిజాన్, బ్రదర్.ఐసాక్ (జూనియర్ స్టీవెన్సన్) బ్రదర్.పాల్ సన్ (జూనియర్ ఆశీర్వాదం) మధురమైన గీతాలు ఆలపించారు. దైవజనులు మాట్లాడుతూ ఎవరు ప్రభువు నామమున బట్టి ప్రార్దిం చేదరో వారు రక్షించబడుదురు. ప్రతిఒక్కరు యేసుక్రీస్తును నమ్ము కోవాలి. ప్రతిఒక్కరు యేసుక్రీస్తు నీస్వరక్షుడుగా స్వీకరించాలి.. అని అద్భుతమయిన సందేశాన్ని అందించారు. యువకులకు, మహి ళలకు, పెద్దలకు, రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరి గింది.ఈ సభలో రామచంద్రాపురం నియోజకవర్గం శాసన సభ్యులు, కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్, వాసంశెట్టి. సత్యం, కూటమి నాయకులు విచ్చేసి అభినందనలు తెలిపారు. ఈ సభల్లో షాలెం చర్చ్ ఆత్మీయ తల్లి సరోజినీ దానియేలును శాలువా కప్పి,పులామలాలు వేసి ఘనంగా సత్కరించారు. ప్రార్థన కూడికల ఏర్పాట్లు,మూడు రోజులు 10 వేల మందికి భోజన సదుపాయాలను మందిరం పెద్దలు, మహిళలు, యువత తదితరులు పర్యవేక్షణలో జరిగాయి. ఈ సభలో జే.జే.ఏం అండ్ ఐ.ఓ.ఏం మినిస్ట్రీస్ పాస్టర్లు, ప్రముఖులు,పెద్దలు పాల్గొనారు.

# బర్డ్ ఫ్లూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వీరన్న చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మిర్తిపాడు గ్రామంలో కోళ్ళ ఫామ్ నందు ఒక్కసారిగా 10 వేల కోళ్ళు వైరస్ సోకి మరణించడంతో అధి కారులను, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు విష జ్వరాలు ప్రజల కుండా అప్రమత్తం చేసేందుకు బిజెపి పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి మిర్తిపాడు గ్రామంలో పర్యటించి మండల అధికారులతో,గ్రామ అధికారులతో, నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నీరుకొండ వీరన్న చౌదరి తెలియజేస్తూ మండల ప్రజలు అధికారుల ఆదేశాలు ఇచ్చేంత వరకు కోడిగుడ్లు గాని,బాయిలర్ కోడి మాంసం గానీ,ఫారం కోడి మాంసాన్ని గానీ తినరాదని అన్నారు. ప్రజలు అధికారుల ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తే బర్డ్ ఫ్లూ వ్యాధి, ప్రజలకు సీజనల వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోగలిగినవారమవుతామని అన్నారు. మండల ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు కోడిగుడ్లను,కోడి మాంసాన్ని కొంతకాలం పాటు ఆహారంగా తీసుకోకూడదని అన్నారు. ఈ నేపథ్యం లోనే గ్రామపంచాయతీ కార్యదర్శి డి. విజయదుర్గ తెలియజేస్తూ గ్రామంలో అంటు వ్యాధులు ప్రబలకుండా డ్రైనేజీలను శుభ్రపరుస్తూ,పరిసరాలను శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వీధులలో చల్లుతున్నామని అన్నారు. మిర్తిపాడు గ్రామంలో ఫౌండ్రీలో చనిపోయిన కోళ్ళను పెద్ద గొయ్యి తీసి ఆ గోతిలో పూడ్చి పెట్టి వైరస్ ప్రబలకుండా తగిన వైరస్ మందులను చల్లడం జరిగిందని అన్నారు. మండల అధికారుల ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు మాకు సహకరిస్తున్నారని అన్నారు.

గ్రామ ప్రజలు మాంసాహారాలకు దూరంగా ఉండాలని గ్రామ ప్రజలకు కార్యదర్శి విజయదుర్గ సూచించారు. గ్రామంలో ఇంటింటికి హెల్త్ సర్వే చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఎన్ రవీంద్ర,ఎక్స్ సర్పంచ్ మేకా కృష్ణమూర్తి, మండల బిజెపి నాయకులు మద్దాల కొండల రావు,గూడపాటి జయరాం, దాసరి సుబ్బారావు, నల్లమిల్లి సుబ్బారావు, గ్రామ పశుసంవర్ధక అధికారి జి శ్యామల, డిజిటల్ అసిస్టెంట్ ఎం కావేరి, మహిళా సంరక్షణా కార్యదర్శి సూర్యాకాంతం, వెల్ఫేర్ అసిస్టెంట్ బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధితోనే సమాజాభివృద్ధి

- డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి
- 18100 మందికి ఉచిత శిక్షణ అందించాం స్వర్ణాంధ్ర రాంబాబు
- ఘనంగా 76వ కుట్టుశిక్షణ ముగింపు వేడుక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రస్తుత సమాజంలో మహిళలు అభివృద్ధి చెందడానికి ప్రభుత్వంతో పాటు స్వర్ణాంధ్ర లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వాటిని అందుకొని మహిళలు ఉన్నత శిఖరాలకు చేరాలని జీవిత బీమా సంస్థ రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం స్థానిక లాలాచెరువులోని స్వర్ణాంధ్ర స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో జరిగిన 76వ బ్యాచ్ ఉచిత కుట్టి శిక్షణ ముగింపు వేడుక లో సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ఓ మనిషి ఎదుగుదలలో నిరంతర కృషి పట్టుదల అందు బాటులో ఉన్న అవకాశాలను ఉపయోగించుకుంటే అభివృద్ధి బాటలో పయనిస్తారన్నారు .స్వర్ణాంధ్ర సేవా సంస్థ ప్రత్యేకించి మహిళల కోసం టైలరింగ్ డ్రెస్ మేకింగ్ మగ్గం వర్క్ లలో ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమన్నారు .వేలాది మందికి ఉచితంగా మెటీరియల్ అందించడంతో పాటు శిక్షణ ఇచ్చి ఉన్నతంగా తీర్చిదిద్దుతున్న నిర్వాహకులు రాంబాబు సేవలను సంధ్యారాణి కొనియాడారు. మహిళలకు వివిధ అంశాలపై చక్కని శిక్షణ అందిస్తున్న స్వర్ణాంధ్ర సేవా సంస్థ సేవలు ఆదర్శనీయమన్నారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వా హకులు రాంబాబు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా సుమారు 18 వేలమందిపైబడి మహిళలకు టైలరింగ్ అండ్ డ్రెస్ మేకింగ్ , మగ్గం, కంప్యూటర్ బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించామన్నారు.ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర సేవలకు సహకరిస్తున్న దాతలకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు.టైలరింగ్, మగ్గం వర్కులలో ప్రధమ,ద్వితీయ స్థానాలలో నిలిచిన శిరీష ,పల్లవి, శైలజ, పల్లవి, శిరీష ,లక్ష్మి, మౌనిక ,మరియమ్మలకు ప్రత్యేక బహుమతులు ముఖ్య అతిథి సంధ్యా రాణి చేతుల మీదుగా అందించారు.76 వ బ్యాచ్ లో ఉత్తీర్ణులైన సుమారు 50 మందికి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందించారు.77వ బ్యాచ్ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంధ్యారాణిని స్వర్ణాంధ్ర పక్షాన దుస్సాలువుతో సత్కరించి జ్ఞాపకం బహుకరించడంతోపాటు నూతన దుస్తులను రాంబాబు విద్యార్థినులతో కలిపి అందించారు.ఈ కార్య్ర కమంలో టీచర్ దివ్య, సిబ్బంది, ధనలక్ష్మి ,మీరా కుమారి ప్రసాద్ , కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొన్నాళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద్దని ఎమ్మెల్యే బత్తుల సూచన

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో కోళ్లు మృత్యువాత పడ్డాయన్న ఘటనపై నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్పందించారు. ఈ అంశంపై కలెక్టర్ పి. ప్రశాంతి గారితో చర్చించానని ప్రజలెవరూ భయాందోళనకు గురవ్వాల్సిన అవసరం లేదని అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. చనిపోయిన కోళ్లను గొయ్యి తీసి పూడ్చి పెట్టే కార్యక్రమాన్ని అధికారులు పూర్తి చేశారని పేర్కొన్నారు. మిగిలిన కోళ్లకు వైరస్ సోకకుండా అవసరమైన ముందు జాగ్రత్తలను అధికారులు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాని భరోసానిచ్చారు. గ్రామంలో, ఫౌల్ట్రీ సంబంధిత ప్రదేశాల్లో అధికారులు శానిటేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు.



ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. దయచేసి కొన్నళ్ల పాటు గ్రామస్థులు చికెన్, గుడ్లు తినవద సందర్భంగా ఎవైరస్ సోకిన కోళ్లను తగిన జాగ్రత్తలతో పూడ్చిపెట్టాలని, వాటి తరలింపులో అత్యంత సురక్షిత మార్గాలను అనుసరించాలని ఆదేశించారు. చనిపోయిన కోళ్లను ప్రజలకు విక్రయించవద్దని హెచ్చరించారు. కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా వెంటనే వైద్య అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే, వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా ఫారాలు, ఫీడ్ స్టోరేజీ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే నివారణ సాధ్యమన్నారు. త్వరలోనే ముందస్తు టీకాను వేసి కోళ్లలో వ్యాధి నిరోధక శక్తిని పెంచేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు ప్రజానీకానికి భరోసానిచ్చారు.

# కాంగ్రెస్ అరాచక పాలన నుండి దేశ ప్రజలను రక్షించాలి పండిట్ దీన్ దయాళ్ ఉద్దేశం

### - జిల్లా బిజెపి శ్రేణులు చిత్ర పటానికి ఘన నివాళి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బిజెపి మాతృ సంస్థ జనసంఘ వ్యవస్థాపకులు శ్రీపండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా బిజేపి కార్యాలయం నందు వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి హాజరైన నాయకులు కార్యకర్తలు పుష్ప మాలలు పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, జిల్లా పూర్వాధ్యక్షులు బొమ్ముల దత్తు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడబాల రామకృష్ణ రావు, రాష్ట్ర యువమోర్చా నాయకులు బేతిరెడ్డి ఆదిత్య , జిల్లా కార్యదర్శి బత్తిన వీరాంజనేయులు,మండల అధ్యక్షులు ఎర్ర వెంకట నాగదేవి, నందివాడ



సత్యనారాయణ నాగల శివకుమార్ ,కాకరాల పవన్ కుమార్,సూర్య ప్రకాష్ రావు, యేసు రాజులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రేలంగి శ్రీదేవి మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం కాంగ్రెస్ యొక్క అరాచక పాలన నుండి దేశ ప్రజలను రక్షించాలి అన్న ఉద్దేశంతో దీన్ దయాల్ ఉపాధ్యాయ, శ్యాంప్రసాద్ ముఖర్జీలు జన సంఘం పార్టీని రాజకీయ క్షేత్రంలో స్థాపించడం జరిగింది అనంతరం జనతా పార్టీ, భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందడం జరిగింది, ఉపాధ్యాయ స్థాపించిన మూల సిద్ధాంతం ఆధారంగా వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ దుష్టపాలనకు వ్యతిరేకంగా ఏర్పడిన నాటి వాజ్పేయి ప్రభుత్వం గాని ప్రస్తుతం 3వ సారి పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వము గాని పేద ప్రజల శ్రేయస్సు ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాయి అని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు అనుగుణంగా నేటి ఉన్నతమైన వారికి సమర్పిస్తున్న ఘనమైన నివాళులు అని అన్నారు.



## 1/70 చట్టాలను సవరించడం గాని రద్దు చేసే ఆలోచన గాని కూటమి ప్రభుత్వానికి లేదు

**మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహన కార్యదర్శి చిన్నం బాబు రమేష్**

పాడేరు చింతూరు డివిజన్ రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం 1/70 చట్టాన్ని సవరించడం గానీ రద్దు చేసే ఆలోచన గాని కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి లేదని ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న వైఎస్ఆర్సిపి గిరిజనులకు ఏం చేసిందని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు?

అన్నదమ్ముల కలిసి ఉంటున్న గిరిజనులు గిరిజనేతలను మధ్య చిచ్చుపెట్టే ఆలోచన వైసిపి చేయడానికి ప్రయత్నిస్తుందని గిరిజన సోదరులను ఆదివాసి సంఘాలను రెచ్చగొట్టి ఈ విధంగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు.. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చవలం బాపన్న దొర పాల్గొన్నారు..



## 1/70 మార్చే ఎలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు

**మండల టిడిపి ప్రెసిడెంట్ గొల్లపూడి పెద్దరాజు**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ గిరిజనులు ఆందోళన చెందవద్దు గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి యాక్ట్ 1/70 మార్చే ఎలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు 1/70 యాక్ట్ ను పరిరక్షిస్తాం ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది గిరిజనులు ఆందోళన చెందవద్దు వైసీపీ నేతలు విషప్రచారం చేస్తూ అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవు గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది 5ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నాడుఅటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైసీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారుకూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోంది


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

మన్యం జిల్లా ఎడిషన్

బుధవారం 12/ఫిబ్రవరి/2025

www.viswamvoice.com






## రంపచోడవరం ఏజెన్సీ లో టీనేజీల ప్రెగ్నెన్సీ లు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** పాడేరు చింతూరు డివిజన్ అల్లూరి సీతా రామరాజు జిల్లా రంపచోడవరం నియోజ కవర్గం సోమవారం సాయంకాలం రంప చోడవరం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో ఏజెన్సీ డీఈవోతో, ఐసిడిఎస్ సిడిపిఓ లతో, అడిషనల్ డీఎంహెచ్ఓ తో, మండల విద్యాశాఖ అధికారులతో, అంగన్వాడి సూపర్వైజర్లతో పోలీస్ అధికారులతో టీనేజీ ప్రెగ్నెన్సీలు నిర్మూలించే విధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ లోను ప్రతి గ్రామంలో టీనేజీ ప్రెగ్నెన్సీలపై అందరికీ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఏజెన్సీలోని సెలవుల్లో బాలికలు ఇండ్లకు వెళ్ళినప్పుడు టీనేజ్ ప్రెగ్నెన్సీ గురించి బాలికల తల్లి దండ్రులకు, ఆయా గ్రామాలకు చెందిన బాలికలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అమ్మాయిలకు మహిళ టీచర్లు, అబ్బాయిలకు జెంట్స్ టీచర్లు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాల లోపు బడి బయట ఉన్న బడి ఈడు పిల్లలను గుర్తించి వారి జాబితా తయారుచేసి సమర్పించాలని అదేవిధంగా స్కూల్లో జాయిన్ చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఏజెన్సీలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి క్వాలిటీ విద్య అందించే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీలోని బాల బాలికలకు విద్య పై దృష్టి పెట్టే విధంగా ఎక్కడికక్కడ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. రంప చోడవరం సబ్ కలెక్టర్ కెఆర్. కల్పశ్రీ మాట్లాడుతూ మండల స్థాయిలో, గ్రామస్థాయిలో టీనేజీ ప్రెగ్నెన్సీలు జరగకుండా అన్ని గ్రామాలలో అంగన్వాడి అధికారులు, విద్యా శాఖ అధికారులు, పోలీస్ శాఖలు అందరూ కలిసి ఎక్కడికక్కడ అవగాహన కల్పించే బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రల పరిధిలో 18 సంవత్సరాల లోపు బాలికలు ఎంతమంది ఉన్నది ముందుగా తెలుసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ డీఈవో వై.మల్లేశ్వరరావు. అడిషనల్ డిఎంహెచ్వో జి. శిరీష, సిడిపివోలు సంధ్యారాణి, లక్ష్మి, దేవమణి, మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణ, బాపన్న దొర, తాత అబ్బాయి దొర, ముత్యాలరావు, వై. వెంకన్న, పి.శ్రీనివాసరావు, టి. సూరారెడ్డి, పోలీస్ అధి కారులు, అంగన్వాడి సూపర్వైజర్లు, పీటర్,ఎన్జీవోస్ తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల శ్రేయస్సు తెలుగుదేశం కూటమి ధ్యేయం

**మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ కు వెయ్యండి.**
**టీడీపీ మండల అధ్యక్షుడు -ఇల్లా చిన్నారెడ్డి**



చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతామరాజు జిల్లా చింతూరు మండలం ఎడుగుట్టపల్లి గ్రామ పంచాయతీ బొడ్డుగూడెం గ్రామం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటికి ఇంటికి ప్రచారం భాగం లో ఇల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ సకల జనుల శ్రేయస్సు కోరే ఉమ్మడి గోదావరి జిల్లా ల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరా బత్తుల రాజశేఖర్ ను మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాల్సిందిగా పట్ట భద్రులను కోరమైనది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, రానున్న రోజుల్లో 20 లక్షల ఉద్యోగ కల్పన ధ్యేయంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ సీడ్ ఏపీ ద్వారా శిక్షణ, 6100 కానిస్టేబుల్ నియామక ప్రక్రియ కూటమి విజయాలుగా కొనియాడారు . ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు గత ప్రభుత్వం ఉద్యోగులు పెట్టిన 519 కోట్ల జిపిఎస్ బకాయిలు విడుదల చేసింది,సి ఎస్ ఎస్ స్కీంకు 627కోట్లు రూపాయలు విడుదల చేసింది,పోలీసులకు ఒక ఇన్స్టాల్మెంట్ సరెండర్ లీవులకు మొత్తం 214 విడుదల చేసింది. విద్య రంగంలో అల్లకల్లోలం సృష్టించిన జీవో 117 ను రద్దు చేసింది, ఉపాధ్యాయులపై మొబైల్ యాప్ భారం తగ్గించింది. 3500 ఖాళీల అధ్యాపక, అధ్యాపకేతర పోస్టులకు భర్తీకి తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 700 కోయ భారతి టీచర్ పోస్టులు భర్తీ,టీచర్లు బాత్రూంలో ఫోటోలు తీయాలనే నాటి జగన్ ప్రభుత్వ ఆదేశాలను రద్దు చేసింది , ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు ఒకటవ తేదీనే జీతం అందేలా చర్యలు, 476 ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 3619 కాంట్రాక్ట్ లెక్చరర్ సేవల పునరుద్ధరణ ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులకు తెలుగు దేశం కుటుంబం 8 నెలలు పూర్తి చేసిందని రాబోయే రోజుల్లో పట్టభద్రులకు నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయలకు మరన్ని ప్రయోజన కార్యక్రమాలు అభివృద్ధి జరగాలంటే ఫిబ్రవరి 27వ తేదీ జరగబోయే ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ తూర్పుగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిగా పేరా బత్తుల రాజశేఖర్ గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన పట్టభద్రులును కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యదర్శి శీలం తమ్మయ్య ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ శ్యామల వినోద్ సయ్యద్ ఆసిఫ్, కట్టా శంకర్, జోగయ్య, వెంకయ్య,చిట్టిబాబు తునికి సత్యం,గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డ్వాక్రా ఖాతాల్లో సొమ్ము జమ పట్ల తప్పు నాదే: బ్యాంకు మేనేజర్

**పోలీసులను ఆశ్రయిస్తామంటున్న సంఘ మహిళలు**



**రాజువమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం , రాజవొమ్మంగి మండలం స్థానిక యూనియన్ బ్యాంకు మేనేజర్ చొరవతో దూసరిపాము పంచాయతీ పరిధిలో సుబ్బంపాడు గ్రామ డ్వాక్రా అరుణ, స్రవంతి సంఘాలకు ఎటువంటి డాక్యుమెంటేషన్ లేకుండా సభ్యులు తీర్మానం లేకుండా వారి ఖాతాల్లో ఒక్కొక్క సంఘానికి 20 లక్షలు చప్పున 40 లక్షలు జమ చేసిన సంఘటన పాఠకులకు విధితమే,ఆయా గ్రూపు సభ్యులు లబో దిబోమంటూ ఉన్నత అధికారులకు పిర్యాదు చేయడంతో సోమవారం వెలుగు ఏపిడి దేగలయ్య విచారణ జరిపారు. ఈ కారణంగా మీనేజరు వివోఏ లీడర్ డాక్యుమెంటేషన్ ఇస్తానని చెప్పడం వల్ల వారి ఖాతాల్లో సొమ్మును జమ చేశానని నేను చేసింది తప్పే అని ఒప్పుకుని ఇలాంటి తప్పు మళ్ళీ చేయకుండా ఉంటానని యూనియన్ బ్యాంక్ మేనేజర్ స్టేట్మెంట్ ద్వారా క్షమాపణ కోరారని దేగులయ్య మీడియాకు తెలిపారు. అరుణా,స్రవంతి రెండు గ్రూపు సభ్యులు పోలీస్ స్టేషన్ నందు యూనియన్ బ్యాంక్ మేనేజర్ పై మా ప్రమేయం లేకుండా మాఖాతాల్లో సొమ్ము జమ చేసినందుకు పిర్యాదు ఇస్తున్నాం అని మీడియాకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీడి దేగలయ్య స్త్రీ నిధి మేనేజర్ నాని బాబుబ్యాంకు లింక్ మేనేజర్ కిషోర్ ఎజీఎంఎస్ వరలక్ష్మి ఎంఎంఎస్ లీడర్స్ పప్పుల బాలమ్మసాగిన దేవి పాల్గొన్నారు.

## నులిపురుగులు మాత్రలు సరైన పద్ధతులు వేయునందున బాలిక మృతి

**బాలిక మృతపై తగు చర్యలు తీసుకుంటారు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం**



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్** రంపచోడవరం, ఫిబ్రవరి 11:- నులిపురుగుల మాత్రలు సరైన పద్ధతిలో వెయ్యనందున ఒక బాలిక మృతిచెందినందున అంగన్వాడి సూపర్వైజర్ ని, ఆశ వర్కర్ ని, ఎ యన్ యం ను, అంగన్వాడి టీచర్ను, ఫార్మసిస్టును విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం ప్రాజెక్ట్ అధికారి వారి క్యాంపు కార్యాలయంలో రంపచోడవరం ఇటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ మారేడుమిల్లి మండలం తాడేపల్లి గ్రామంలో కత్తుల వెంకటరెడ్డి, సుబ్బలక్ష్మి దంపతుల కత్తుల రేష్మిత ఐదు సంవత్సరాలు బేబీ నులిపురుగుల మాత్రలు పద్ధతి ప్రకారం బేబీకి మాత్రలు వెయ్యనందున బేబీ సీరియస్ అవ్వటం వలన వెంటనే రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించగా రేశ్మిత చనిపోవడం జరిగిందని అదేవిధంగా నిర్లక్ష్యం వహించిన అంగన్వాడి సూపర్వైజర్ నీ, ఎ యన్ యం ను, ఆశ వర్కర్ ను, అంగన్వాడీ టీచర్ ను, ఫామ ఫామ్ సిస్టను విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. సంబంధిత వైద్యాధికారులకు సోకజ్ నోటీసులు కూడా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వెంటనే తాడేపల్లి గ్రామం సందర్శించి బేబీఏవిధంగా చనిపోయింది ఏవిధంగా మాత్రలు వేసింది కొన్ని వివరాలు స్వీకరించడం జరిగిందని అదేవిధంగా పూర్తి స్థాయిలో విచారణ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## వివాదాలు లేకుండా మన్యం బంద్ శాంతియుతంగా గిరిజనులు నడుచుకుంటారు అన్న గిరిజన సంఘాలు



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి గ్రామం లో బంధు శాంతియుతంగా జరిపిన గిరిజనులు 1/70 యాక్ట్ సవరించాలని ఏపి అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపడుతున్న బంద్ విరమిస్తున్నట్లు గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు వంతు బాలకృష్ణ,తాము సూరిబాబు, కొండ్ల సూరిబాబు,గంపా నాగరాజు తదితరులు మంగళవారం తెలిపారు. మంగళవారం సాయంత్రం రాజవొమ్మంగిలో గిరిజన సంఘాల ఐక్యవేదిక సమావేశం ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులు,పి రామరాజు,వజ్రపు అప్పారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకులు వంతు బాలకృష్ణ,తాము సూరిబాబు,తదితరులు మాట్లాడుతూ. 1/70 యాక్ట్,గిరిజన హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, అయ్యన్న వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ11,12 తేదీలలో గిరిజన సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆదివాసీలు పోరాటం ఉధృతం చేశారు. మంగళవారం బంద్ కు సహకరించిన మండల ప్రజలు,పలు ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, దుకాణ దారులకు, గిరిజనులకు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు సింగిరెడ్డి అచ్చారావ్,జి ప్రసాద్, ఈకా శ్రీను,పి చిన్నాలు దొర,వై లక్ష్మణరెడ్డి.బి రామకృష్ణ,కుంజం జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## ఈ 12న జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ను తాత్కాలికంగా విరమణ ఆదివాసి జేఏసీ నాయకులు ప్రజానీకానికి విజ్ఞప్తి



దేవీపట్నం, విశ్వం వాయిస్ : ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ... ఈనెల 12వ తేదీన అనగా బుధవారం నాడు జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ ను తాత్కాలికంగా విరమించుకున్నామన్నారు. ఈరోజు 11 వ, తేదీన జరిగిన అఖిలపక్షం నాయకులు,విద్యార్థి సంఘాలు, రాజకీయపక్షాల నాయకులు మన్యం బంద్ కారణంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 1/70 చట్టం జోలికి వెళ్ళాము అని స్పష్టంగా చెప్పటంతో రేపు జరగబోయే మన్యం బంద్ విరమించుకుంటున్నమన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసి హక్కులు,చట్టాలు పరిరక్షణ కోసం ఆదివాసి మేధావులు రాజకీయ పార్టీలకతీతంగా ఆదివాసీ ప్రజానీకం, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు,కరక్షకులు, మహిళలు, యువతీ యువకులు,విద్యార్థులు,ప్రజా సంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పీసా గ్రామసభ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామవాలంటీర్స్ అన్ని వర్గాల ప్రజానీకం స్వచ్ఛందంగా భవిష్యత్ తరాల కోసం జరుగుతున్న మన్యం బంద్ లో పాల్గొన్నందుకు ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ప్రత్యేక ఉద్యమ అభినందనలు తెలియ జేస్తుందన్నారు. కావున ఈనెల 12 తేదీన జరిగే రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్ కు ఆర్టీసి అధికారులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానికం సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి లో గుండెకు భరోసా అవగాహన కార్యక్రమం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** గుండె వ్యాధుల పై ప్రజలకు, ఆశ వర్కర్స్ కి డా. సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్) మంగళ వారం చింతూరు ప్రభుత్వ ఏరియా నందు అవగాహన కల్పించడం జరిగింది. గుండెకు సంబందించిన ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలని సూపరింటెండెంట్ డా. ఎం వి.కోటిరెడ్డి తెలిపారు. గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలు, అలాగే తక్షణమే అందించే వైద్య సేవలపై ఆయన రోగులకు, ప్రజలకు మరియు ఆశ వర్కర్స్ కి అవగాహన కల్పించారు. మన రాష్ట్ర ప్రభుత్వం స్టెమి పేరుతో ప్రభుత్వ ఆసుపత్రు లలో గుండె నొప్పి వచ్చిన వారికి గంట వ్యవధి లో అందించే రూ. నలభై ఐదు వేల విలువైన ఇంజక్షన్ ను చింతూరు ఆసుపత్రిలో అందుబాటులో కి ఉంటుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఈ సమాచారాన్ని ప్రతీ ఒక్కరూ మీ మీ గ్రామస్తులకు కూడ తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధి కారులు డా సాయి కిషోర్ రెడ్డి ( ఫిజిసియన్ ), డా శశికళ ( గైనకాలజిస్ట్ ) డా శ్రీ హర్ష ( పెడియాట్రీషియన్ ) డా స్పందన, కుమారి (హెడ్ నర్స్) , ఆశ వర్కర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మన్యం బంద్ విజయవంతం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఏజెన్సీ అభివృద్ధికి 1/70 చట్ట సవరణ పరిష్కారమని ఏజెన్సీ ఆదివాసి హక్కులను కించపరిచే విధంగా మాట్లాడిన అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా 48 గంటల మన్యం బంద్ మొదటి రోజు జయప్రదంగా కొనసాగిందని రెండో రోజు ప్రజానీకం ఆదివాసి యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. చింతూరు ఆదివాసి గిరిజన సంఘాలు పిలుపు 48 గంటలు మన్యం బంద్ లో మొదటి రోజు మంగళవారం నాడు చింతూరు సెంటర్లో వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు సంపూర్ణ బంద్ నిర్వహించడం మండల వ్యాప్తంగా చిడుమూరు, ఏడుగురాళ్లపల్లి, తుమ్మల, తులసిపాక, ఏ జి కోడేరు, మండల వ్యాప్తంగా సంపూర్ణ బంద్ జరిగింది ఈ సందర్భంగా చింతూరు సెంటర్ నందు జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన అసెంబ్లీ స్పీకర్ గా ఉన్న అయ్యన్నపాత్రుడు గారు ఆదివాసి హక్కులను కాలరాయాలని కార్పొరేట్ సంస్థలకు గుప్త వ్యాపారులకు ఏజెన్సీలో భూములపై ఖనిజ సంపదపై హక్కులు కల్పించే లని కుతంత్రాలతో మాట్లాడడం సరైన విధానం కాదని ఆదివాసి సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఎన్నికల సందర్భంగా ఆదివాసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ హామీని అమలు చేయాలని ఈ ప్రాంతంలో ఉన్న పోలవరం నిర్వాసితులకు సంపూర్ణ పరిహారం పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి జేఏసీ నాయకులు జల్లి నరేష్ మాట్లాడుతూ1/70 సవరణ శాసనసభ స్పీకర్ క్షమాపణలు చెప్పాలని కోరారు. యువత ఉద్యోగులు అత్యధికంగా పాల్గొనాలని చింతూరు కేంద్రంలో ఉన్న వ్యాపార ప్రభుత్వ సంస్థలు కార్యాలయాలు పాఠశాలలో అందరూ బందుకు సహకరించాలని జయప్రదం చేయాలని బంద్ విజయవంతం చేయడమే ప్రభుత్వానికి కను విప్పు కలిగించడం అన్నారు,ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లా డుతూ ఆదివాసులకు అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ ప్రాంతంలో ఉన్న ఐటీడీఏ ల ద్వారా ఆదివాసీల ప్రాంతాలలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే చర్యలు చేపట్టవచ్చు అని 1/70 సవరణను ప్రస్తావిం చడం అంటే ఆదివాసీలకు అన్యాయం చేసేటటువంటి ఆలోచనని అన్నారు రాబోయే రోజుల్లో ఆదివాసి లకు అన్యాయం చేసే చర్యలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు పండా కృష్ణయ్య, బుగ్గ ముత్తయ్య, ఆదివాసి ఉపాధ్యాయ నాయకులు, సోడే నారాయణ జేఏసీ నాయకులు టి రవి, కాక సీతారామయ్య, గిరిజన సంఘం నాయకులు కురసం బ్రహ్మయ్య కారం నాగేష్, పాండు నాగర్జున్ పోడియం,లక్ష్మణ్, కారం సుబ్బారావు, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్య, సోడే రాఘవయ్య, రెడ్డి, పాల్గొన్నారు.

**అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదివాసులకు క్షమాపణలు చెప్పాలి**
**ఐక్య ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల డిమాండ్.**

## మొదటిరోజు మన్యం బందు విజయవంతం

**12 వ తేదీన జరిగే బంద్ విరమణ -ఆదివాసీ జె ఏ సి**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో మంగళవారం జరిగిన బందు ప్రశాంతం గా ముగిసింది. 1/70 అమలు చేస్తాము అని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు స్పష్టమైన నిర్ణయంతో 12వ తేదీ బుధవారం జరిగే బందును ఆదివాసీ సంఘాలు విరమించుకున్నాయి. మంగళవారం జరిగిన బందు ప్రశాంతంగా ముగిసింది. తొలి రోజు ఈ బందుకు సహకరించిన కూనవరం మండల రైతాంగానికి, వ్యాపారస్తులకు,ఆటో యూనియన్ వారికి,మ్యాజిక్ యూనియన్ వారికి, మండల ప్రజా నీకానికి, అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియ జేసు కుంటున్నాము అని ఆదివాసి సంఘాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గుజ్జ.మోహన్ రావు, బాబు. బొర్రయ్య, గుజ్జ. విజయబాబు(జడ్పిటిసి) ప్రజా ప్రతినిధులు, మడకం. నాగమణి, సోడే.శంకర్ రిబొగ్గా.వెంకమ్మ, సున్నం. రాంబాబు, కారం. జయసుధ, తెల్లం.నీరోషా, కరక.వెంకన్న బాబు,సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మేకల. నాగేశ్వరావు, మాడెం.బాబు, తాలూరి. శ్రీని వాసరావు, కొండా. ఈశ్వర్, వైసిపి నాయకులు గుజ్జా.బాబు, ఆవుల. మరియ దాసు, మండల యువకులు కరక.రాజ్ కుమార్, సున్నం. రాజశేఖర్, సంపత్, సతీష్, బొగ్గా.సుబ్బయ్య, గుండం.బాబు రావు, పేద. రామయ్య, గుండం.బుచ్చమ్మ, బొగ్గా.బుచ్చయ్య,సుబ్బమ్మ తదితరులు భారీస్థాయిలో పాల్గొని మొదటి రోజు బంద్ ను విజయవంతం చేసారు.

# హీరోయిన్ లిప్స్ సర్జరీ.. నిజం ఎంత?



బాలీవుడ్, టాలీవుడ్ హీరోయిన్స్‌లో ఎంతో మంది అందం కోసం చిన్న చిన్న సర్జరీ చేయించుకున్నారు. హీరోయిన్స్ మాత్రమే కాకుండా హీరోల్లోనూ కొందరు సర్జరీలు చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు పెద్ద పెద్ద సర్జరీలు సైతం చేయించుకున్న వారు ఉన్నారు. కొందరు సర్జరీలు వికటించడంతో సినిమాలకు దూరం అయిన వారు ఉన్నారు. ఇప్పుడు ఈ సర్జరీల విషయం ఏందుకు వచ్చిందంటే స్టార్ హీరోయిన్ త్రిష లిప్స్ సర్జరీకి సిద్ధం అయ్యిందనే వార్త తమిళ్ మీడియాలో ప్రముఖంగా వినిపిస్తోంది. కెరీర్ ఆరంభం నుంచి త్రిష లిప్స్ విషయంలో కొందరు ట్రోల్స్ చేస్తూ వస్తున్నారు. చాలా సార్లు ఆమె లిప్స్ గురించి దారుణమైన బూతులు తిట్టిన వారు ఉన్నారు. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు 20 ఏళ్ల తర్వాత త్రిష ఇప్పుడు లిప్స్ సర్జరీకి వెళ్లడంపై ఆలోచన చేస్తుందట. ఇప్పటికీ చాలా బిజీగా సినిమాలు చేస్తున్న త్రిష ఉన్నట్టుండి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కారణం ఏమై ఉంటుందా అంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. ఇన్నాళ్లు అయినా లిప్స్ గురించి విమర్శలు ఆగడం లేదు, అందుకే త్రిష ఈ నిర్ణయాన్ని తీసుకుందని, కేవలం 20 నుంచి 30 రోజుల్లో సర్జరీ జరగడంతో పాటు, నార్మల్‌గా షూటింగ్‌కు హాజరు అయ్యే విధంగా త్రిష చిన్న సర్జరీకి సిద్ధం అవుతోందని తమిళ్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆమె నుంచి కానీ, ఆమె సన్నిహితుల నుంచి కానీ ఈ విషయమై ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ త్రిష ఇప్పుడు ఉన్నట్టు ఉంటేనే బాగుంటుందని, ఆమె అందం పెంచుకోవడం కోసం లిప్స్ షేప్ కోసం సర్జరీకి వెళ్తే అభిమానులకు ఆమె నిరాశ కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో త్రిష సర్జరీ చేయించుకోవడం ద్వారా లేని పోని అనారోగ్య సమస్యలు సైతం వస్తాయేమో అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. త్రిష సర్జరీ గురించి వస్తున్న వార్తలు పుకార్లే కావాలని, నిజం కాకూడదని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. త్రిష ప్రస్తుతం టాలీవుడ్‌లో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా విశ్వంభర సినిమాలో నటిస్తోంది. ఈ సమ్మర్‌లోనే చిరంజీవితో కలిసి త్రిష విశ్వంభర సినిమాతో రానుంది. మరో వైపు తమిళ్‌లోనూ సూపర్ స్టార్ సినిమాలో నటిస్తోంది. త్వరలోనే అక్కడ కూడా ఈ అమ్మడి సినిమా విడుదల కాబోతుంది.

# ఇకపై ప్రి రిలీజ్ ఈవెంట్లకు రూల్ బుక్!



దక్షిణాదిన సినిమా ఫీల్డుకి, రాజకీయ రంగానికి విడదీయరాని బంధం ఉంది. సినిమా వాళ్లు రాజకీయాల్లోకి వెళ్లడం, రాజకీయాలపై కామెంట్లు చేయడం.. రాజకీయ నాయకులూ సినిమాలు, ఇక్కడి వ్యక్తుల గురించి మాట్లాడ్డం కామన్. అలాగే సినిమాల్లో రాజకీయాల మీద సెటైర్లు వేయడం ఎప్పట్నుంచో ఉన్నదే. కానీ ఈ మధ్య సినిమా వేడుకల్లో రాజకీయాల గురించి మాట్లాడ్డం ట్రెండ్‌గా మారింది. ఇందుకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓ ముఖ్య కారణం అని చెప్పాలి. గత వైసీపీ ప్రభుత్వం తన సినిమాలను టార్గెట్ చేసే క్రమంలో మొత్తంగా ఫిలిం ఇండస్ట్రీని టార్గెట్ చేసిన నేపథ్యంలో 'రిపబ్లిక్' సినిమా ఈవెంట్లో రాజకీయ వ్యాఖ్యలతో వేడి పుట్టించారు. ఆ తర్వాత పలు సినిమా వేడుకల్లో సినిమా వాళ్లు పొలిటికల్ కామెంట్లు చేయడం చూశాం. ఐతే ఇటీవల ఇది ఒక ఇబ్బందికర పరిణామంగా మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అసందర్భోచితంగా చేసే పొలిటికల్ కామెంట్ల వల్ల ఒక వర్గంలో సినిమా పట్ల వ్యతిరేకత పెరగడం.. సోషల్ మీడియాలో నెగెటివిటీ స్ప్రెడ్ అయి ఆ చిత్రానికి చేటు జరగడం చూస్తున్నాం. తాజాగా 'లైలా' సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో కమెడియన్ పృథ్వీ '151 మేకలు 11 మేకలయ్యాయి' అంటూ పరోక్షంగా వైసీపీని ఎద్దేవా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఇది ఏమాత్రం అవసరం లేని కామెంట్ అనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఒకప్పుడు వైసీపీలో ఉండి.. తర్వాత ఆ పార్టీకి వ్యతిరేకిగా మారిన పృథ్వీ.. సందర్భం వచ్చినపుడల్లా ఆ పార్టీని టార్గెట్ చేస్తున్నారు. కానీ బయట ఏం మాట్లాడినా ఓకే కానీ.. ఒక సినిమా ప్రి రిలీజ్ ఈవెంట్లో సందర్భం లేకుండా ఇలాంటి కామెంట్స్ చేసి వైసీపీ మద్దతుదారులను రెచ్చగొట్టి సినిమాకు వ్యతిరేకంగా పని చేసేలా చేశారనే చర్చ జరుగుతోంది. ఈ కామెంట్ తర్వాత పృథ్వీనే కాక.. లైలా టీంను కూడా వైసీపీ వాళ్లు టార్గెట్ చేస్తున్నారు. ఇది పూర్తిగా అనవసరమైన రచ్చ అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారం ఇండస్ట్రీలోనూ చర్చనీయాంశంగా మారింది. ఇకపై సినిమాల ప్రి రిలీజ్, ప్రమోషనల్ ఈవెంట్లలో ఎవ్వరూ రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా అంతర్గతంగా మార్గదర్శకాలు విడుదల చేయాలనే చర్చ ఇండస్ట్రీలో జరుగుతున్నట్లు సమాచారం.

# పవన్ ఫాంలో ఉన్నంత కాలమేనా ఈ బ్రాండ్!

టాలీవుడ్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్టార్ డమ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అప్పుడప్పుడు ఆయన ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునే ప్రయత్నాలు వివిధ రూపాల్లో హైలైట్ అవుతుంటాయి. పవన్ కళ్యాణ్ సినిమా టైటిల్స్ ను వినియోగించుకున్న హీరోలు కొంత మంది ఉన్నారు. మెగా వారసుడు వరుణ్ తేజ్ పవన్ నటించిన తొలి ప్రేమ టైటిల్తో ఓ సినిమా చేసి సక్సస్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా వరుణ్ కెరీర్ లో ఫీల్ గుడ్ లవ్ స్టోరీగా మిగిలిపోయింది. ఆ తర్వాత విజయ్ దేవరకొండ కూడా పవన్ టైటిల్తో ఓ సినిమా చేసి యావరేజ్ సక్సెస్ అందుకున్నాడు. శివ నిర్వాణ దర్శకత్వం వహించిన చిత్రమిది. మ్యూజికల్ గా సినిమా మంచి విజయం సాధించింది. ఇంకా పవన్ మ్యానరిజమ్ , డైలాగు డిక్షన్ ని అనుసరించి ఫేమస్ అయిన నటులు చాలా మంది ఉన్నారు. ఈనేపథ్యంలో తాజాగా పవన్ సినిమా టైటిల్స్ తో మరింత మంది ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఇప్పటికే పవన్ కి డైహార్డ్ ఫ్యాన్ గా నితిన్ ఫేమస్. పవన్ టైటిల్ తాజాగా యంగ్ హీరో శర్వానంద్ కూడా పీకే టైటిల్తో నే ఓ సినిమా చేసే యోచనలో ఉన్నాడు. ప్రస్తుతం జానీ టైటిల్ ని యూవీ క్రియేషన్స్ పరిశీలిస్తోంది. అలాగే యాంకర్ ప్రదీప్ కూడా అక్కడ అమ్మాయి..ఇక్కడ అబ్బాయి- టైటిల్ తో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది పవన్ కళ్యాణ్ తొలి సినిమా టైటిల్ అన్న సంగతి తెలిసిందే. ఆసినిమా పవన్ కి డెబ్యూగా మంచి బ్రేక్ ఇచ్చింది. ఇవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చే చిత్రాలు. అయితే పవన్ బ్రాండ్ అన్నది అతడు సినిమాల్లో కొనసాగినంత కాలమే కనిపిస్తుంది. ఆయన పూర్తిగా రాజకీయాల్లో బిజీ అయితే ? ఆయన సినిమా టైటిల్స్ వాడుకున్నా అంత ఇంపాక్ట్ ఉండదు. అందుకే ఇలా యంగ్ హీరోలంతా పవన్ ఫాంలోఉన్నప్పుడే ఆయన బ్రాండ్ ని వాడాలని యంగ్ హీరోలంతా బలంగా ఫీక్సైనట్లు కనిపిస్తుంది.



# భారత గడ్డపై నెట్ ఫ్లిక్స్ పాక్ పాట.. నిప్పులు చెరుగుతున్న నెటిజన్లు

నెట్ ఫ్లిక్స్ కు ఉన్న ఆదరణ రీత్యా ఈ డాక్యుమెంటరీ విశేష ఆసక్తి నెలకొంది. తీరా చూస్తే డాక్యుమెంటరీలో చాలా వాస్తవాలను దాచిపెట్టారంటూ నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు.

భారత గడ్డపై నెట్ ఫ్లిక్స్ పాక్ పాట..నిప్పులు చెరుగుతున్న నెటిజన్లు

పాకిస్థాన్ పై భారత బ్యాటింగ్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఎన్ని అద్భుత ఇన్నింగ్స్ లు ఆడాడు..? ప్రపంచ కప్ లో పాకిస్థాన్ తో మ్యాచ్ జరిగిన ప్రతిసారీ మాస్టర్ బ్లాస్టర్ చెలరేగేవాడు.. 2022లో జరిగిన టి20 ప్రపంచ కప్ లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి ఎలాంటి ఇన్నింగ్స్ ఆడాడు..? కళ్లు చెదిరే ఆ ఇన్నింగ్స్ టి20ల చరిత్రలోనే హైలైట్.. ..కానీ, ఇవేవీ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ కు కనిపించడం లేదట. దానికి పాకిస్థాన్ ప్రతిభ మాత్రమే కనిపిస్తోందట.. ఒకటికి రెండుసార్లు ఇలా జరగడంతో భారత నెటిజన్లు మండిపడుతున్నారు. అతిపెద్ద మార్కెట్ అయిన మన దేశ ప్రేక్షకులను నెట్ ఫ్లిక్స్ ఏవిధంగా చూస్తున్నదో దీనిద్వారా తెలిసిపోతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ ఇండియాపై పక్షపాతం ఆరోపణలు గతంలోనూ వచ్చాయి. కాస్త వామపక్ష భావజాలం కనిపిస్తోందంటూ విమర్శలు వినిపించాయి. గతంలో ఎందుకలా జరిగింది? ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారా? అనేది చర్చనీయం కూడా అయింది. అయితే, ఆ తప్పులను దిద్దుకోకపోగా మళ్లీ పక్షపాత ఎజెండాతో పనిచేస్తోందనే విమర్శలు మూటగట్టుకుంటోంది. ఈ నెల 19 నుంచి పాకిస్థాన్ వేదికగా చాంపియన్స్ ట్రోఫీ జరగనున్న సందర్భంగా భారత్-పాకిస్థాన్ గత మ్యాచ్ ల విశేషాలతో స్పోర్ట్స్ డాక్యుమెంటరీ 'ది గ్రేటెస్ట్ రివాల్రీ: ఇండియా వర్సెస్ పాకిస్థాన్' ట్రైలర్ గతవారం విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడు డాక్యుమెంటరీ విడుదలైంది. నెట్ ఫ్లిక్స్ కు ఉన్న ఆదరణ రీత్యా ఈ డాక్యుమెంటరీ విశేష ఆసక్తి నెలకొంది. తీరా చూస్తే డాక్యుమెంటరీలో చాలా వాస్తవాలను దాచిపెట్టారంటూ నెటిజన్లు ధ్వజమెత్తుతున్నారు. పాక్ కు లేని కీర్తిని ఆపాదిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. ఇది దారుణం అంటూ నిప్పులు చెరుగుతున్నారు. షార్జాలో జరిగిన మ్యాచ్ లో పాకిస్థాన్ రిగ్గింగ్ చేసి గెలిచినట్లు డాక్యుమెంటరీలో చూపించలేదని.. షోయబ్ అక్తర్ బౌలింగ్ ను సచిన్ అద్భుతంగా ఎదుర్కొన్న ఇన్నింగ్స్ ను చూపించలేదని మండిపడుతున్నారు.

విరాట్ కోహ్లి అద్భుత ప్రదర్శనలీలో కొన్నింటిని తప్పించారని.. అతడిని తక్కువ చేసి చూపే ప్రయత్నం ఇదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 'ఐసీ 814: ది కాందహార్ హైజాక్', 'ఖాకీ: ది బిహార్ చాప్టర్' తదితర ప్రాజెక్టులతో భారతీయుల సెంటిమెంట్ ను దెబ్బతీసిందనే విమర్శలు గతంలో వచ్చాయి. అయినా, పద్ధతి మార్చుకోకుండా తాజాగా డాక్యుమెంటరీలోనూ పక్షపాత చూపిందనే బ్యాడ్ నేమ్ తెచ్చుకుంది. భారత్ వంటి భారీ మార్కెట్ పట్ల ఓ అంతర్జాతీయ సంస్థ వ్యవహరించాల్సిన తీరు ఇది కాదనే అభిప్రాయం వినిపిస్తోంది.




# చాంపియన్స్ ట్రోఫీకి టీమిండియా స్టార్ పేసర్ ఔట్?




ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ ముంగిట టీమ్ ఇండియాకు గట్టి దెబ్బనే తగిలింది. వన్డే ఫార్మాట్ లో ప్రపంచ కప్ తర్వాత అత్యంత కీలకమైన ఈ టోర్నీలో భారత్ విజేతగా నిలిచి 11 ఏళు దాటింది. ఈసారి డిఫెండింగ్ చాంపియన్ పాకిస్థాన్ సొంతగడ్డ పై టోర్నీ జరుగుతోంది. భారత మ్యాచ్ లు దుబాయ్ లో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో టీమ్ ఇండియా సర్వసన్నద్ధం అవుతోంది. వన్డేల్లో వేగంగా ఆడే ఇంగ్లండ్ తో ప్రస్తుతం మూడు మ్యాచ్ ల సిరీస్ లో తలపడుతోంది. 13 పరుగులు.. 50వ సెంచరీ.. భారీ రికార్డులపై రోహిత్ గురి చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి మొదలుకానుంది. ఆందుకోసం గత నెలలోనే 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. అయితే, మార్పులు-చేర్పులకు మంగళవారం వరకు అవకాశం కల్పించారు. అన్నిటికంటే బిగ్ షాక స్టార్ పేసర్ బుమ్రా టోర్నీకి అందుబాటులో ఉండడం లేదని తేలడం. బుమ్రా సాధారణ బౌలర్ కాదు.. వైవిధ్యంతో బంతులేసే అతడు బ్యాట్స్ మెన్ ను బెంబేలెత్తిస్తాడు. అలాంటి బౌలర్ కు గాయమైతే అది తీవ్రంగానే ఉంటుంది. రెండేళ్ల కిందట అయిన గాయం ఈ సంగతినే చెప్పింది. ఇక గత నెల మొదట్లో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదో టెస్టులో బుమ్రా గాయంతో తప్పుకొన్నాడు. అప్పుడే అతడు కొన్నాళ్లు క్రికెట్ కు దూరం అయినట్లేనని ప్రమాద సంకేతాలు వచ్చాయి. ఇప్పుడవి నిజమయ్యాయి. భారతీయ కంపెనీకే పగ్గాలు ఫిబ్రవరి 19 నుంచి చాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ మెగా టోర్నీ వన్డే ఫార్మాట్ లో జరగనుంది. వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్న బుమ్రా అందుబాటులో ఉంటాడా? లేదా అనేదానిపై బీసీసీఐ మంగళవారం నిర్ణయం ప్రకటించనుంది. బుధవారం అహ్మదాబాద్ లో ఇంగ్లాండ్ తో మూడో వన్డేలో బుమ్రాను ఆడిస్తారనే వార్తలు వచ్చాయి. కానీ, అతడు బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)కే పరిమితం అయ్యాడు. దీంతో ఫిట్ నెస్ పై సందేహాలు వస్తున్నాయి. బుమ్రా అందుబాటులో లేకుంటే అతడి స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాను తీసుకునే చాన్సుంది. ఒండో వన్డేలో అరంగేట్రం చేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తినీ చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేస్తారని అంటున్నారు.

## క్రీడా వాయిస్

# చేతులు మారనున్న ఐపీఎల్ ఫ్రాంచైజీ.. భారతీయ కంపెనీకే పగ్గాలు

ఆడింది మూడు సీజన్లు.. ఇందులో తొలి సీజన్ లోనే విజేతగా ఆవిర్భావం.. రెండో సీజన్ లో త్రుటిలో టైటిల్ లాస్.. మూడో సీజన్ లో కెప్టెన్ మార్పుతో కాస్త ఇబ్బంది పడి వెనుకంజ.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆ ఫ్రాంచైజీ ప్రస్థానం.

%దీఎ: ౨బజుఋుఎఱ ఱవంఎ ఎ 11 ఫీవఎ 2025 1:50౹వీ

%చేతులు మారనున్న ఐపీఎల్ ఫ్రాంచైజీ.. భారతీయ కంపెనీకే పగ్గాలు

ఆడింది మూడు సీజన్లు.. ఇందులో తొలి సీజన్ లోనే విజేతగా ఆవిర్భావం.. రెండో సీజన్ లో త్రుటిలో టైటిల్ లాస్.. మూడో సీజన్ లో కెప్టెన్ మార్పుతో కాస్త ఇబ్బంది పడి వెనుకంజ.. ఇదీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఆ ఫ్రాంచైజీ ప్రస్థానం. మరొక్క 40 రోజుల్లో టోర్నీ 18వ ఎడిషన్ ప్రారంభం కానుండగా అనూహ్యంగా ఫ్రాంచైజీ చైతులు మారింది. ఐపీఎల్ లో మూడే సీజన్లు ఆడినా.. గుజరాత్ టైటాన్స్ (జీటీ) మంచి జట్టుగా గుర్తింపు పొందింది. పోలిక అనవసరం కానీ.. ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ కంటే మెరుగైన టీమ్ గుజరాత్ టైటాన్స్. 2022 సీజన్ లో అడుగుపెట్టిన మొదటి ఏడాదే విజేతగా నిలిచింది. 2023లో రన్నరప్ తో సరిపెట్టుకుంది. ఈ రెండుసార్లు టీమ్ ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యానే కెప్టెన్. 2024లో మాత్రం గుజరాత్ టైటాన్స్ ప్రయాణం ఒడిదొడుకులతో సాగింది. మినీ వేలంలో హార్దిక్ ను తన పాత ఫ్రాంచైజీ ముంబై ఇండియన్స్ తీసేసుకోవడంతో గుజరాత్ మీద దెబ్బపడింది. హార్దిక్ దూరం కావడంతో జీటీ పగ్గాలను యువ బ్యాట్స్ మన్ శుబ్ మన్ గిల్ కు అప్పగించారు. అయితే, హార్దిక్ వంటి ఆల్ రౌండర్ స్థానాన్ని భర్తీ చేసేవారు లేక జట్టులో సమతుల్యం లోపించింది. దీని ప్రభావం జట్టు విజయాలపై పడింది. వచ్చే నెల 14 నుంచి మొదలుకానున్న ఐపీఎల్ కొత్త సీజన్ కు ముందే గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ ఓనర్ షిప్ మారనుంది.

ప్రస్తుతం లగ్జెంబర్గ్ కు చెందిన సీవీసీ క్యాపిటల్ పార్ట్ నర్స్ ఆధీనంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ ను టొరెంట్ గ్రూప్ దక్కించుకోనుంది. 67 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. టొరెంట్ గ్రూప్ గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భారతీయ సంస్థనే కావడం విశేషం. దీనిని ఉత్తమ్ భాయ్ నాథ్ లాల్ మెహతా స్థాపించారు. ఆయన కుమారులు సుధీర్, సమీర్ నిర్వహణ బాధ్యతలు చూస్తున్నారు. గ్యాస్, ఫార్మాస్యూటికల్స్, విద్యుత్తు రంగ వ్యాపారాల్లో ఉన్న టొరెంట్ గ్రూప్ కు నిరుడు సెప్టెంబరు నాటికే 25 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ ఉంది.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099956647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com